# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ప్రతీ క్షణం.. ప్రజల పక్షం








సంపుటి: 01 | సంచిక: 322 | హైదరాబాద్ | గురువారం | 08-05-2025 | పేజీలు: 08 | వెల 4/-


## ఎప్పుడు? ఎక్కడ?

- ఆపరేషన్ సిందూర్ వీడియోలు రిలీజ్ చేసిన భారత్ ఆర్మీ




7

## పాకిస్తాన్ కు చుక్కలు చూపించిన



3




# 5 నిమిషాలు.. 9 టెర్రర్ క్యాంప్స్ .. 24 మిసైల్స్


**ప్రజాక్షేత్రం, న్యూ డిల్లీ( మే 07):**

పహల్గామ్ టెర్రల్ అటాక్ కు భారత్ ప్రతీకారం తీర్చుకుంది. జమ్మూకాశ్మీర్ లో 26 మంది అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులకు భారత్ ఎట్టకేలకు బుద్ధి చెప్పింది. ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత సైన్యం పీవోకే, పాకిస్తాన్ లోని ఉగ్రస్థావరాలను టార్గెట్ గా చేసుకుని దాడి చేసింది. ఈ దాడితో ప్రపంచ దేశాలు మొత్తం ఆపరేషన్ సింధూర్ పై చర్చించుకుంటున్నాయి.మే 6 న అర్ధరాత్రి 1.05 గంటల నుంచి 1.30గంటల వరకు ఆపరేషన్ సింధూర్ జరిగింది.అంటే 25 నిమిషాలు 24 మిసైళ్లతో పీవోకే,పాకిస్తాన్ లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది భారత్ సైన్యం. పక్కా ఇంటిలిజెన్స్ సమాచారంతో పీవోకే, పాకిస్తాన్ లోని తొమ్మిది టెర్రర్ క్యాంపుల వైపు దూసుకెళ్లాయి. పక్కా ప్లానింగ్ తో టెర్రర్ క్యాంపులపై బాంబులు జారవిడిచి వెనుదిరిగాయి. ఇదంతా మెరుపు వేగంతో జరిగిపోయింది. పాక్ సైన్యం గుర్తించి ప్రతిస్పందించేలోగా ఐఏఎఫ్ ఫైటర్ జెట్లు తిరిగొచ్చేశాయి. అత్యాధునిక సాంకేతిక సాయంతో గురిచూసి వదిలిన మిసైల్స్ టెర్రర్ క్యాంపులను పేల్చేశాయి. జైషే మొహమ్మద్ (జెఎం), లష్కరే తోయిబా (ఎల్ఇటి), హిజ్బుల్ ముజాహిదీన్‌లతో సంబంధం ఉన్న 80 మందికి పైగా ఉగ్రవాదులుఈ దాడుల్లో మరణించారని ఉన్నత వర్గాలు తెలిపాయి. ఇండియన్ ఆర్మీ దాడులు చేసిన కాసేపటికే సోషల్ మీడియాలో వీడియోలు ప్రత్యక్షమయ్యాయి. పాక్ పౌరులు ఈ దాడులను తమ ఫోన్లలో రికార్డు చేసి ట్విట్టర్ లో పోస్టు చేశారు.ఇండియా దాడిని అటు పాకిస్తాన్ కూడా ధృవీకరించింది. ఇండియాకు ఏ క్షణంలోనైనా బుద్ధి చెబుతాం..ప్రతీకార దాడి చేస్తామని హెచ్చరించింది. మరో వైపు పాకిస్తాన్, ఇండియా దాడులను ప్రపంచం తట్టుకోలేదని ఐక్యరాజ్యసమితి తెలిపింది. సంయమనంతో ఇరు దేశాలు సామరస్యంగా చర్చించుకోవాలని సూచించింది. జమ్మూకశ్మీర్ లో ఇటీవల జరిగిన పహల్గామ్ టెర్రర్ అటాక్ లో కొత్తగా పెళ్లైన నవ వధువరూలు కూడా ఉన్నారు. నేవీ అధికారి వినయ్ ను టెర్రరిస్ట్ హతమార్చిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో మృతదేహం దగ్గర అతడి భార్య ఏడుస్తున్న దృశ్యం అందరినీ కలిచివేసింది. టెర్రర్ అటాక్ లో హిందూత్వాన్ని టార్గెట్ చేసినట్టుగా మతం అడిగి మరీ చంపిన వారి వైఖరికి జవాబుగా హిందూత్వ ప్రతీకారంగా, మహిళల సింధూరాన్ని గుర్తు చేసేలా ఈ దాడులకు ఆపరేషన్ సిందూర్ అని పేరు పెట్టినట్టుగా తెలుస్తోంది.

## భారత ఆర్మీని చూసి గర్విస్తున్నాం



2



## ఉగ్రవాది మసూద్ అజహర్ కుటుంబంలో 14 మంది మృతి

**ప్రజాక్షేత్రం, న్యూ డిల్లీ( మే 07):**

పహెల్గాం లో జరిగిన ఉగ్రవాదికి భారత్ రెండు వారాల తరువాత ప్రతీకారం తీర్చుకుంది. భారతదేశం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపింది. మంగళవారం అర్ధరాత్రి తరువాత పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 జేషే మహ్మద్, లష్కరే తోయిబా ఉగ్రవాదుల స్థావరాలపై దాడి చేసి నాశనం చేశాయి. భారత బలగాలు టార్గెట్ పూర్తి చేసుకుని తిరిగి వచ్చాయని రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది. భారత్ చేపట్టిన ఈ దాడుల్లో పలువురు ఉగ్రవాదులు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి.భారత బలగాలు చేపట్టిన ఈ చర్యకు ఆపరేషన్ సింధూర్ అని పేరు పెట్టారు. ఈ దాడిలో జేషే మమ్మద్ వ్యవస్థాపకుడు, మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ మౌలానా మసూద్ అజహర్ కుటుంబం మొత్తం చనిపోయిందని ప్రచారం

మిగతా 2వ పేజీలో..



## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

- 23 మంది మావోయిస్టుల హతం..!

2



భారతమాత భద్రకాళిగా మారితే దానినే 'ఆపరేషన్ సింధూర్' అంటారు. టెర్రరిస్టులపై భారత ఆర్మీ దాడుల నేపథ్యంలో ఆర్టిస్ట్ హరి తాడోజు మనోగతమిది!

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌పై ముస్లింలు ఫిర్యాదు

- ఉగ్రవాదులు వ్యాఖ్యలపై మండిపాటు



2



# రాష్ట్రాలను అలెర్ట్ చేసిన కేంద్రం

**ప్రజాక్షేత్రం, న్యూ డిల్లీ( మే 07):**

పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను టార్గెట్ చేసుకునేందుకు ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ ఆపరేషన్ తర్వాత కేంద్రం మరింత అప్రమత్తంగా ఉంటోంది. అన్ని సైనిక విభాగాలను యాక్టివేట్ చేసింది. పాకిస్థాన్ ఎలాంటి దుశ్చర్యకైనా దిగొచ్చన్న సమాచారంతో ఫుల్ ప్రిపేర్డ్‌గా ఉంది భారత్. అర్థరాత్రి నుంచి ప్రధానమంత్రి, కేంద్ర హోంశాఖ మంత్రి, రక్షణ శాఖ మంత్రి వివిధ వర్గాలతో అత్యవసర భేటీలు నిర్వహిస్తున్నారు. జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తూ తదుపరి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తున్నారు. వివిధ వర్గాలను అప్రమత్తం చేసే క్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న సీఎంలు, డీజీపీలతో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అత్యవసరంగా జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రాలకు కీలక సూచనలు చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఆదేశించారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి చంద్రబాబు, రేవంత్ రెడ్డి, డీజీపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. కేంద్రం ఆదేశాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు అధికారుల తో అత్యవసర

మిగతా 2వ పేజీలో..

# పాకిస్తాన్ కు చుక్కలు చూపించిన మహిళలు

**ప్రజాక్షేత్రం, న్యూ ఢిల్లీ(మే 07)**

పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ (పీఓజేకే) లోని ఉగ్రవాదుల స్థావరాలపై జరిగిన దాడులను ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత్ సైన్యం చేపట్టినట్లు కల్నల్ సోఫియా కురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీతో కలిసి సోషియా ఖురేషీ, వ్యోమికా సింగ్ మీడియా సమావేశంలో పాల్గొని ఆపరేషన్ సిందూర్ వివరాలు వెల్లడించారు. ఈ వివరాలు తెలియజేయడానికి ముందు ఉన్నస్థాయి సమావేశం జరిగింది.ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన మీడియా సమావేశంలో కల్నల్ సోఫియా ఖురేషీ మాట్లాడుతూ.. పాకిస్తాన్, పీఓకేలోని ఇతర ప్రాంతాలలో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు చేసినట్లు వీడియో ఆధారాలు ప్రదర్శించారు. ఆన్‌బోర్డ్ టార్గెటింగ్ సిస్టమ్స్, డ్రోన్‌ల ద్వారా సేకరించిన ఫుటేజ్‌లతో లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ ఉగ్రసంస్థలకు అనుసంధానంగా ఉన్న శిబిరాలు సహా కీలక ఉగ్రవాద స్థావరాలపై ప్రత్యక్షంగా దాడులు చేసినట్లు నిర్ధారించారు.కసబ్, డేవిడ్ హెడ్లీ ట్రైనింగ్ తీసుకున్న బేస్ క్యాంపులు బద్దలయ్యాయి కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ఇంటెలిజెన్స్ సాయంతో మొత్తం 21 ఉగ్రవాద స్థావరాలను గుర్తించి, వాటిలో తొమ్మిదింటిని లక్ష్యంగా చేసుకుని దాడులు చేశాం. మంగళవారం అర్ధరాత్రి 1.05 నుంచి 1.30 గంటల మధ్య ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. భారత్ టార్గెట్ చేసిన ఉగ్రవాదుల స్థావరాలలో 2008లో ముంబయి దాడులకు పాల్పడిన అజ్మల్ కసబ్, డేవిడ్ హెడ్లీ శిక్షణ తీసుకున్న శిబిరం ఉందని కర్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. ఇది లాహోర్‌కు 40 కిలోమీటర్ల దూరంలోని మురిద్కేలోని లష్కరే తోయిబా ఉగ్రవాద స్థావరం అని తెలిపారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఆపరేషన్ సిందూర్ ముఖ్య ఉద్దేశాన్ని వెల్లడించారు. "పహల్గాం ఉగ్రవాద దాడి బాధితులకు, వారి కుటుంబాలకు న్యాయం చేయడానికి భారత సైన్యం ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టింది. 9 ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేపట్టి విజయవంతంగా ధ్వంసం చేశాం. పాక్ ప్రజలు, పాక్ ఆర్మీకి ఎలాంటి నష్టం కలగకుండా కేవలం ఉగ్రవాదుల స్థావరాలను ఎంచుకున్నామని వ్యోమికా సింగ్ తెలిపారు.

**ఆపరేషన్ సింధూర్: ఉగ్రవాద స్థావరాలపై దాడులు**

పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత సైన్యం బుధవారం తెల్లవారుజామున జైషే మహ్మద్ (జెఎం), లష్కరే తోయిబా (ఎల్ఈటీ) ఉగ్రవాద సంస్థలకు చెందిన తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై క్షిపణి దాడులు చేసింది. ఏప్రిల్ 22న జరిగిన దాడిలో 25 మంది భారతీయులు, ఒక నేపాల్ టూరిస్ట్ ప్రాణాలు కోల్పోవడం తెలిసిందే. దాంతో భారత ప్రభుత్వం, ఇంటెలిజెన్స్ వర్గాలు ఉగ్రవాదుదల స్థావరాల సమచారాన్ని పక్కాగా సేకరించి దాడికి ప్లాన్ చేశాం.భారత బలగాలు బహావల్‌పూర్, సియాల్‌కోట్, భింబర్, మురిద్కే, తెహ్రా కలాన్, కోట్లి, ముజఫరాబాద్‌లలోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశాయి. జెఎం, ఎల్‌ఈటీతో పాటు హిజ్బుల్ ముజాహిదీన్ శిక్షణ శిబిరాలు, వాటి ఆపరేషనల్ బేస్‌లు ఉన్న ప్రాంతాలపై సైతం సైన్యం మెరుపు దాడి చేసి నాశనం చేసింది. అర్ధరాత్రి సరిగ్గా 1.44 గంటలకు ఈ వైమానిక దాడులు పూర్తయ్యాయని, కేవలం 23 నిమిషాల వ్యవధిలో నే ఆపరేషన్ పూర్తి చేసినట్లు రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. రక్షణ మంత్రిత్వ శాఖ పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారత సైన్యం ఈ చర్యలు తీసుకుందని.. అయితే ఎలాంటి పాకిస్తాన్ ఆర్మీ స్థావరాలు, పాక్ పౌరుల జోలికి వెళ్లలేదని స్పష్టం చేసింది.





# భారత ఆర్మీని చూసి గర్విస్తున్నాం



- **ఆపరేషన్ సింధూర్‌పై కాంగ్రెస్ హర్షం**

**ప్రజాక్షేత్రం, న్యూ ఢిల్లీ( మే 07):**

ఆపరేషన్ సింధూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సింధూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సింధూర్‌పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ రక్షణ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహవల్‌పూర్‌లోని జైష్ఎమొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు మురిద్కేలోని లష్కరేఎతోయిబా వంటి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్స్ తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం.



# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

**ప్రజాక్షేత్రం, కొత్తగూడెం(మే 07):**

తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య భీకర కాల్పులు జరిగాయి. వివరాలు.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా కర్రెగుట్టల్లో గత రెండు వారాల పైగా వేల సంఖ్యలో భద్రతా దళాలు మావోయిస్టుల వేటలో నిమగ్నమైన విషయం విదితమే. ఈ క్రమంలోనే ఇప్పటివరకు సుమారు పదిమంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. కాగా తాజాగా బుధవారం ఉదయం బీజాపూర్ జిల్లాలోని కర్రెగుట్ట ప్రాంతాల్లో సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు మావోయిస్టులు తారాసపడ్డారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇప్పటివరకు 23 మంది మావోయిస్టులు నేలకొరిగినట్లు సమాచారం. కాగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలం నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అంతిమ లక్ష్యంగా జరుగుతున్న ఆపరేషన్ "కగార్" స్వల్ప విరామం తర్వాత తీవ్ర రూపం దాల్చింది. ప్రస్తుతం జరుగుతున్న ఎదురు కాల్పుల్లో మావోయిస్టులు భారీ సంఖ్యలోనే మృతి చెందారు అన్న వార్తలు వినవస్తున్నాయి. అయితే డ్రోన్ కెమెరాల సహాయంతో మావోయిస్టుల కదలికలను పసిగట్టి కాల్పులకు పాల్పడినట్లు విశ్వసనీయ సమాచారం.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌పై ముస్లింలు ఫిర్యాదు

**ప్రజాక్షేత్రం, సంగారెడ్డి(మే 07):**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌పై పోలీసు స్టేషన్‌లో కొందరు ముస్లిం యువకులు ఫిర్యాదు చేశారు. ముస్లింలు ఉగ్రవాదులు అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ.. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో మున్సిపల్ ఛైర్మన్ ఖాజా ఆధ్వర్యంలో ఎస్ఐ కాశీనాథ్‌కు వారు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వాళ్లు అన్నారు.100 శాతం ముస్లింలు ఉగ్రవాదులే అని అనడం తప్పు అని.. ఉగ్రవాదానికి ఇస్లాంతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇస్లాం శాంతి, ప్రేమకు సంబంధించన మతం అని అన్నారు. ముస్లింల గుర్తింపు అయిన టోపీలు, గడ్డాలు, కుర్తాలు, స్కార్ఫ్‌లను పవన్ కల్యాణ్ ఉగ్రవాదానికి చిహ్నాలుగా ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. పవన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాళ్లు డిమాండ్ చేశారు.

# ఆపరేషన్ సింధూర్ ను స్వాగతిస్తున్నాం: సీపీఐ

**ప్రజాక్షేత్రం, హైదరాబాద్(మే 07):**

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేయడాన్ని స్వాగతిస్తున్నాం. ఉగ్రవాదానికి మతం లేదు,కులం లేదు, దేశం లేదు. పాకిస్తాన్ ఉగ్రవాదులే బెనజీర్ భుట్టోను హత్య చేశారు. పాకిస్తాన్ దేశం ఉగ్రవాదుల చేతుల్లోనే ఉంటుంది. కచ్చితంగా చెడును నియంత్రించాల్సిందే, న్యాయాన్ని బతికించుకోవాలి. ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఆశ్రయమిస్తుంది. పాక్ క్రమిత కాశ్మీర్ ఉగ్రవాదులకు అడ్డాగా మారింది. ఆపరేషన్ సిందూరు విజయవంతం కావాలని కోరుకుంటున్నాం. భారత ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని కలిగించాలి. ఉగ్రవాదాన్ని పూర్తిగా కంట్రోల్ చేయాలి. కాశ్మీర్ సమస్యను పూర్తిగా పరిష్కరించాలి. ఆ సమస్యను పరిష్కరించకపోవడం వలన అమాయకులు బలవుతున్నారు. సమస్యకు పరిష్కారం ఎలానో ప్రభుత్వం త్వరగా ఆలోచించాలి. ఈ సమస్య పరిష్కారం కోసం అన్ని పార్టీల సలహాలు తీసుకోవాలి. భారతదేశం సహనానికి మారుపేరు.. శాశ్వతంగా ఉగ్రవాదం నుంచి విముక్తి జరగాలని అన్నారు. ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి. మావోయిస్టులు చర్చలకు వస్తామంటే చర్చలకు ఒప్పుకునేది లేదని కేంద్ర మంత్రులు అంటున్నారు. మంత్రులు స్థాయి లేకుండా మాట్లాడుతున్నారు. మావోయిస్టులు తప్పు చేస్తే తప్పకుండా ఖండిస్తాం. వాళ్లు కూడా మనుషులే కదా. ఈరోజు కూడా కర్రెగుట్టలో 22 మందినీ ఎన్కౌంటర్ చేశారు.. ఎంతమందిని చంపితే మీ రక్త దాహం తీరుతుంది. ఈ ఘటనల వల్ల వాళ్లకు సంతోషంగా ఉంటుందని అన్నారు. ఆపరేషన్ కగార్ ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. మీరు మంత్రులుగా శాశ్వతంగా ఉండరు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించాం. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.ఆర్టీసీలో యూనియన్లను నడిపే హక్కును ప్రభుత్వం కల్పించాలి. గత ప్రభుత్వం లానే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుంది. యూనియన్ నడిపే హక్కు బ్రిటిష్ కాలం నుంచే ఉంది. యూనియన్లను నడపకుండా యూనియన్లను రద్దు చేసింది కేసీఆర్. యూనియన్ గుర్తింపు ఎన్నకలు పునరుద్ధరించాలని ప్రభుత్వానికి కోరాము. కొన్ని సమస్యలపై ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటీని వేయడం జరిగింది. రేవంత్ రెడ్డి ఆవేదనతో ఆవేశంతోను, ఆందోళనతోను ఓ ప్రకటన చేశారు. సీఎం ఓర్పు, సహనంతో వ్యవహరించి పరిస్థితి చక్కదిద్దాలి. ఈ సమస్యకు కారణమైన వాళ్ళు ఎవరో ప్రజలకు అర్థమయ్యే విధంగా రేవంత్ రెడ్డి చెప్పాలి. మీరు అధికారంలోకి వచ్చే నాటికే అప్పులు కాకుండా 60నుంచి 70 వేల కోట్లు బకాయిలు ఉన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఒకటో తారీకు ఉద్యోగాలకు జీతాలు ఇవ్వలేదు.

## ఉగ్రవాది మసూద్ అజహర్ కుటుంబంలో

# 14 మంది మృతి

మొదటిపేజీ తరువాయి

జరుగుతోంది. ఉగ్రవాదుల స్థావరాలతో వారి నివాస ప్రాంతాలపై సైతం భారత బలగాలు 25 నిమిషాలపాటు మెరుపు దాడులు చేయగా మసూద్ కుటుంబంలో 14 మంది వరకు చనిపోయారని రిపోర్టులు చెబుతున్నాయి. భావల్ పూర్ లోని ఉగ్ర స్థావరంపై దాడి చేయగా మసూద్ ఫ్యామిలీ చనిపోయినట్లు కథనాలు వస్తున్నాయి. అయితే ఆ సమయలో మసూద్ అక్కడ లేదని జేషే వర్గాల సమాచారం. మసూద్ అజహర్ జైష్ఎమహమ్మద్ ఉగ్రవాద సంస్థ అగ్రేత. ఈ ఉగ్ర సంస్థ భారతదేశంలో పలు ఉగ్రదాడులకు పాల్పడింది. వీటిలో వందలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. వీటికి భారతదేశం ఇప్పుడు ప్రతీకారం తీర్చుకుంది. బహవల్పూర్ లోని స్థావరాలపై జరిగిన దాడుల్లో మసూద్ అజహర్ కుటుంబంలో 14 మంది వరకు మరణించినట్లు తెలుస్తోంది. ఇంకా ఎటువంటి అధికారిక సమాచారం బయటకు రాలేదు.మసూద్ అజహర్ భార్య పేరు షాజియా, వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు.



మసూద్ అజహర్ కు మొత్తం 5 మంది సోదరులు, ఆరుగురు సోదరీమణులు ఉన్నారు. ఉగ్రవాది మసూద్ పెద్ద సోదరుడు మహమ్మద్ తాహిర్ అన్వర్ , రెండవ సోదరుని పేరు ఇబ్రహీం అజహర్. వీరితో పాటు సోదరులు అబ్దుల్ రౌఫ్, తల్హా సైఫ్, మహమ్మద్ అమ్మర్ పేర్లు ఉన్నారు. మసూద్ అందరు సోదరులు ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొంటారు. వీరికి సంతానం చాలా మంది ఉన్నారు. వారికి ఉగ్రవాద శిక్షణ శిబిరాల్లో శిక్షణ ఇస్తున్నారు.సోదరీమణుల విషయానికి వస్తే, మసూద్ అజహర్ ఒక సోదరి జహ్రా బీవి, ఆమె భర్త పేరు హాఫీజ్ జమీల్. రెండవ సోదరి అబ్దా బీవి, భర్త పేరు మహమ్మద్ తయ్యూబ్. మూడో సోదరి పేరు రాబియా బీవి, ఆమె భర్త అబ్దుల్ రషీద్. ఈ అన్ని సోదరీమణుల భర్తలు కూడా ఉగ్రవాదులు. మొత్తంగా చెప్పాలంటే వీరిది ఉగ్రవాదుల కుటుంబం. భారత్ లో జరిగిన ఎన్నో దాడుల్లో జైషే మహ్మద్ గ్రూప్ హస్తం ఉంది. నేరుగా ఆ గ్రూప్ ఉగ్రవాదులు భారత్‌లో పలుమార్లు ఉగ్రదాడులకు పాల్పడటంతో దీనిని నిషేధిత ఉగ్రవాద సంస్థగా పలు దేశాలు ప్రకటించాయి. పాక్ ఉగ్రవాదులకు స్వర్గధామం కావడంతో ఆ ప్రాంతంలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని తమ కార్యకలాపాటు చేపడుతుంటారు.



# కశ్మీర్‌లో కొనసాగుతోన్న ఉగ్రవేట..

- **100 నివాసాల్లో పోలీసుల సోదాలు**

**ప్రజాక్షేత్రం, న్యూ ఢిల్లీ( మే 07) :**

పహల్గాం ఉగ్రదాడి (Pahalgam Terror Attack) నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ముష్కరుల కోసం వేట కొనసాగుతోంది. ఉగ్రవాదుల కోసం భద్రతా సిబ్బంది, పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ఈ మేరకు అనుమానితుల నివాసాల్లో పోలీసులు ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. పహల్గాం దాడి అనంతరం ఇప్పటివరకు 100కు పైగా అనుమానిత ఉగ్రవాదులు, వారి అనుచరుల ఇళ్లల్లో తనిఖీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం ఒక్కరోజే 30కి పైగా ప్రాంతాల్లో సోదాలు చేసినట్లు చెప్పారు. పహల్గాం దారుణం అనంతరం జమ్మూకశ్మీర్‌లో పోలీసులు సోదాలు ప్రారంభించారు.కాగా ఇప్పటివరకు 100కు పైగా ఉగ్రవాదుల అనుచరులు, అనుమానితుల ఇళ్లల్లో సోదాలు చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

పహల్గాం దాడి ఘటన సమాచారం ఇవ్వండి: స్థానికులకు ఎన్ఐఏ విజ్ఞప్తి "ఉగ్రవాదులకు మద్దతిచ్చి దాడులకు సహకరిస్తున్న వారిని పట్టుకోవడంలో రాష్ట్ర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నిషేధిత ఉగ్రవాద సంస్థలు, చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు చేసేవారి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. దీనిలో భాగంగానే 100కు పైగా ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. ఉగ్రదాడిలో భాగమైన ప్రతి ఒక్కరికీ శిక్ష పడాల్సిందే" అని పోలీసు అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే.. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులకు సంబంధించిన 31 ఇళ్లల్లో పోలీసులు సోదాలు చేసి ఆయుధాలు, డిజిటల్ పరికరాలు, సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్స్, సాక్షుల సమక్షంలో ఈ సోదాలు నిర్వహించారు. ఉగ్రవాదులకు పరికరాలను సమకూర్చిన కేసులో నిందితుడు అమిర్ అహ్మద్ గోర్జీ ఇంట్లో కూడా పోలీసులు తనిఖీలు చేశారు. 2021లోనే ఎన్ఐఏ అతడిని అరెస్ట్ చేసింది.

# రాష్ట్రాలను అలెర్ట్ చేసిన కేంద్రం

మొదటిపేజీ తరువాయి

సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వెళ్తున్న టైంలోనే మీడియాతో మాట్లాడుతూ ఆర్మీ తీసుకున్న చర్యతో భారతీయుల గర్వపడుతున్నారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన ఆర్మీకి ప్రతి భారతీయుడు బాసటగా నిలువాలని సూచించారు. సీఎంగా తన బాధ్యత నిర్వర్తిస్తున్నానని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఒక్కటిగా ఉండాల్సిన సమయం ఇదని తెలిపారు. రాజకీయాలు కాదు దేశం ముందు...దేశంలోకి వచ్చి చంపుతుంటే చూస్తూ ఉరుకుంటే ఎలా అని ప్రశ్నించారు. భారత రక్షణ రంగంలో హైదరాబాద్ అత్యంత కీలక ప్రాంతం అని... అన్ని విభాగాలను అప్రమత్తం చేస్తున్నట్టు వెల్లడించారు.సైన్యానికి అండగా ఉన్నామని చెప్పేందుకు గురువారం ర్యాలీ నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ ర్యాలీకి అన్ని పార్టీలు రావాలని రాజకీయాలకు అతీతంగా ర్యాలీలో పాల్గొనాలని ముఖ్యమంత్రి సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా తాను ఇవాళ్టి మాక్ డ్రిల్‌లో పాల్గొనడం లేదని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ యూపీ డీజీపీకి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర పౌరుల భద్రతకు ఎలాంటి ముప్పు రాకుండా చూడాలని అన్నారు. కీలకమైన ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని చెప్పారు. సీఎం ఆదేశాలతో యుపి డిజిపి ప్రశాంత్ కుమార్ అన్ని జిల్లాలు, కమిషనరేట్లు, పోలీసు యూనిట్లతో మాట్లాడారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతను పెంచాలని చెప్పారు.




# ఎప్పుడు? ఎక్కడ? ఎలా?

- **ఆపరేషన్ సిందూర్ వీడియోలు రిలీజ్ చేసిన భారత్ ఆర్మీ**

**ప్రజాక్షేత్రం, న్యూ ఢిల్లీ( మే 07)**

పహల్గామ్ ఉగ్రవాద దాడి జరిగిన 15 రోజుల తర్వాత, భారత సైన్యం తన శక్తిని ప్రదర్శించి, ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ వైమానిక దాడిలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబం, సన్నిహితులు సహా అనేక మంది ఉగ్రవాదులు మరణించారు. భారత ప్రభుత్వం బుధవారం ఆపరేషన్ సిందూర్ వీడియో, ఫోటోగ్రాఫిక్ ఆధారాలను విడుదల చేసింది.సైనిక అధికారులు ఉగ్రవాద స్థావరాలపై దాడికి సంబంధించిన క్లిప్‌లను కూడా చూపించారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితులకు న్యాయం చేయడానికి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించినట్టు కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని నాశనం చేశారు. గత మూడు దశాబ్దాలుగా పాకిస్తాన్‌లో ఉగ్రవాదులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇవి పాకిస్తాన్, పీఓకే రెండింటిలోనూ విస్తరించి ఉన్నాయి.

**కల్నల్ సోఫియా ఖురేషి ప్రెస్ మీట్‌లో ఏం చెప్పారు?**

కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ, POJKలో మొదటి లక్ష్యం ముజఫరాబాద్‌లోని సవాయి నాలా క్యాంప్ అని చెప్పారు. ఇది నియంత్రణ రేఖ నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది లష్కరే తోయిబా శిక్షణా కేంద్రం. 2024 అక్టోబర్ 20న సోనామార్గ్, 24 అక్టోబర్ 2024న గుల్మార్గ్, 22 ఏప్రిల్ 2025న పహల్గామ్‌లో జరిగిన దాడుల్లో పాల్గొన్న ఉగ్రవాదులు ఇక్కడే శిక్షణ పొందారు.

ఈ దాడి తెల్లవారుజామున 1:05 నుంచి 1:30 గంటల మధ్య జరిగిందని వైమానిక దళ వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ తెలిపారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితులకు, వారి కుటుంబాలకు న్యాయం చేయడానికి భారత సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్ ప్రారంభించాయి. తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని విజయవంతం అయ్యాం. పౌరులకు ఎలాంటి నష్టం జరగకుండా, ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా టార్గెట్‌స్‌ను ఫిక్స్ చేశాం. పహల్గామ్ దాడికి బాధ్యత వహిస్తున్నట్లు రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే సంస్థ ప్రకటించుకుందని అన్నారు. ఈ సంస్థ లష్కరే తోయిబాతో సంబంధం కలిగి ఉంది.



ఈ దాడిలో పాకిస్తాన్ ప్రమేయం ఉందని తేలింది. పహల్గామ్‌పై జరిగిన దాడి పిరికిపంద చర్య అని, పహల్గామ్ దాడి దర్యాప్తులో పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలను స్పష్టమయ్యాయని అన్నారు.ఉగ్రవాద కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న మా నిఘా సంస్థలు భారతదేశంపై మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని సూచించాయని, వాటిని నిరోధించడం, ఎదుర్కోవడం అవసరమని భావించామని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అన్నారు.ఈ ఉదయం, సీమాంతర ఉగ్రవాదాన్ని నిరోధించేలా భారత్ స్పందించిందని అన్నారు. ఉగ్రవాదుల మౌలిక సదుపాయాలు నాశనం చేయడంపై దృష్టి పెట్టాం. ఈ ప్రెస్ మీటింగ్ ప్రారంభంలో, 2001 పార్లమెంటు దాడి, 2008 ముంబై ఉగ్రవాద దాడి, ఉరి, పుల్వామా, పహల్గామ్ దాడులతో సహా భారతదేశంపై జరిగిన అనేక దాడులకు సంబంధించిన క్లిప్‌ను కూడా చూపించారు



## భారతసైన్యానికి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేసిన నర్సంపేట బిజెపి నాయకులు

- **పాకిస్తాన్ పై భారత్ యుద్ధం...**
- **పాకిస్తాన్ గూడు చెదిరిపోయింది**
- **భారత్ తో పెట్టుకుంటే అంతే సంగతులు....**

**నర్సంపేట,మే 07(ప్రజాక్షేత్రం):** పహల్గం ఉగ్ర దాడికి ప్రతీకారంగా,ఆక్రమిత కాశ్మీర్ పాకిస్తాన్ లోని ఉగ్రవాద మూలాలైన 9 ఉగ్రవాద శిబిరాలపై భీకర దాడి చేసిన సందర్భంగా ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ చేపట్టిన ఎదురుదాడికి మద్దతు పలుకుతూ.. భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్ చౌరస్తా నుంచి జయలక్ష్మి సెంటర్ వరకు ఈ బైక్ ర్యాలీ నిర్వహించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. పాకిస్తాన్ భూభాగంపై ఉన్న ఉగ్రవాదులను మట్టుబెట్టిన భారతసైన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తు ప్రధాని నరేంద్ర మోదీ చిటికెన వేలుని కూడా తాకలేరు పాకిస్తాన్ మొత్తం కలిసిన మా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలో మోడీకి చెప్పుకోపో అన్నారు.కదరా ఇప్పుడు ఏమైంది మోడీ గురి పెడితే ఎలా ఉంటుందో చూసారా 100 మందికి పైగా ఉగ్రవాదులను హతం చేసిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా నరేంద్ర మోడీ కి త్రివిధ దళాలకు,ఆర్మీ సైన్యానికి నర్సంపేట భారతీయ జనతా పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు టాకూర్ రవీందర్ సింగ్ (చిన్న),గోలి యుగేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్,సూత్రపు సరిత సీనియర్ నాయకులు మల్యాల సాంబమూర్తి, పోనుగోటి రవీంద్ర చారి,నూనె రంజిత్,బుసాని సుదర్శన్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,వరంగంటి రాజ్ కుమార్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్,చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్,ఎస్టీ మోర్చా నాయకులు బానోతు రాజేందర్,బీజేవైఎం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, బీజేవైఎం కార్యదర్శి చిలువేరు అన్వేష్,చొప్పరి రాజేష్,బట్టు మదన్,తండా శ్రీనాథ్, దుంకోజు మహేష్,బుర్ర శ్రీకాంత్,పోతురాజు కార్తీక్,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వరి ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోలు చేయాలి

- **కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి**
- **ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

**నర్సంపేట,మే 07(ప్రజాక్షేత్రం):**రైతుల వరి ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోలు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టి కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని కుంటి సాకులతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాత్సారం చేయవద్దని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే మిల్లర్లపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం రోజు ఆయన నేతృత్వంలోని ఎంసిపిఐ యు ప్రతినిధి బృందం నర్సంపేట మండలంలోని ఇటుకల పెల్లి రెండు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఉన్నాయని కనీస వసతులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సరైన విధంగా పంటలను ఆరబెట్టుకోవడానికి తూర్పార పట్టడానికి స్థలం లేక రోడ్డుపైనే వరిధాన్యాన్ని ఆరబోసుకొని గాలి దుమారం అకాల వర్షాలతో రైతులు పండించిన పంటను కాపాడుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తక్షణమే రైతులు పండించిన వరి ధాన్యాన్ని కుంటి సాకులు చెప్పకుండా రైతులకు సరిపడా గన్ని సంచులను ఇచ్చి కొనుగోలు చేసి రైస్ మిల్లర్ల వద్ద ఎలాంటి దోపిడి జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అలాగే కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులను పరదాలను తూర్పార బట్టే యంత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో కానీ రైసు మిల్లుల వద్ద



కానీ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వ యంత్రాంగం తగిన విధంగా స్పందించకపోతే తగిన విధమైన పోరాట కార్యాచరణ తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రచార ఆర్భాటాలు మాని క్షేత్రస్థాయిలో రైతులకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంభ బాబురావు,డివిజన్ కార్యదర్శి మహమ్మద్,రాజా సాహెబ్,రైతుల తదితరులు పాల్గొన్నారు.




## సెహబాస్ మౌనిక...

- **పుట్టినరోజున నిరుపేదలకు అన్న సమారాధన**
- **పలువురికి ఆదర్శంగా నిలిచిన సీనియర్ వీడియో జర్నలిస్ట్ వంకాయల ప్రభాకర్**

**విశాఖపట్నం,మే 07(ప్రజాక్షేత్రం):**నగరానికి చెందిన లోకల్ ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ వీడియో జర్నలిస్ట్ వంకాయల ప్రభాకరరావు పెద్ద కుమార్తె మౌనిక పుట్టినరోజు సందర్భంగా కెప్టెన్ రామారావు జంక్షన్ దగ్గర ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద పేదలకు అన్నసమారాధన ఏర్పాటు చేసారు. ప్రస్తుత సమాజంలో జన్మదిన వేడుకలకు వేలు, లక్షలు ఖర్చు చేసి ఎంతో ఆడంబరాలు చేస్తున్న నేపథ్యంలో అందుకు భిన్నంగా ప్రభాకర్ తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు పట్టెడన్నం పెట్టి నిరాడంబరంగా వేడుక జరపడం ద్వారా పలువురికి ఆదర్శవంతంగా నిలవడం ఎంతైనా అభినందనీయం. ఈ సందర్భంగా స్థానిక ఆలయ కమిటీ ప్రతినిధులు,సభ్యులు తండ్రీ,కూతురును దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు.



## వెలువర్తి గ్రామంలో ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**వలిగొండ,మే 07(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రోజున శ్రీ స్వామి కళ్యాణం వైభవంగా భక్తుల కన్నుల పండుగ నిర్వహించారు.రక్షబంధనం హోమం పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను వేద పండితులు పోగులకొండ ఆదిత్య శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాలకమండలి సభ్యులు స్వామి వాళ్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గంజి అశోక్, ధర్మకర్తలు ఎడవల్లి శివలక్ష్మి, రవ్వ నరేందర్,గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం

**మాక్లూర్,మే 07(ప్రజాక్షేత్రం):**

మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని,మాదక ద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని నార్కోటిక్ డిఎస్పి బుచ్చయ్య అన్నారు.తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో బుధవారం ఉదయం మక్లూర్,గుత్పా సాయంత్రం మాణిక్ బండర్, ఓడ్యట్పల్లి గ్రామాలలో మాదక ద్రవ్యాలు,కల్తీకల్లుపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ముందుగా మండల కేంద్రం మాక్లూర్ లో ర్యాలీ చేపట్టారు.నార్కోటిక్స్ డీఎస్పీ ఎన్ బుచ్చయ్య మాట్లాడుతూ గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారన్నారు.ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ మరియు కల్తీకల్లు విషయంలో 1908కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు సైతం కల్తీకల్లుపై అవగాహన పెంపొందించుకోవలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజశేఖర్,ఎంపీడీవో లక్ష్మారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ముత్తన్న, గ్రామ కార్యదర్శులు,గ్రామ సమైక్య మహిళా సభ్యులు, స్థానిక పోలీస్ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది,అంగన్ వాడి టీచర్లు,ఆశ వర్కర్లు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ జోన్4, 26వ వార్డు అక్కయ్యపాలెం లలితా నగర్ లో అక్రమ భవన నిర్మాణం.

**మామూళ్ల మత్తులో సచివాలయం టౌన్ ప్లానింగ్**

**విశాఖపట్నం,మే 07(ప్రజాక్షేత్రం):**జీవీఎంసీ జోన్4,26వ వార్డు అక్కయ్యపాలెం లలితా నగర్ లో అక్రమ భవన నిర్మాణం జోరుగా సాగుతోంది. మామూళ్ల మత్తులో సచివాలయం, టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ఉండడంతో బిల్డర్ చక చక నిర్మాణం సాగిస్తున్నాడు. ఈ అక్రమ భవనంపై చేపడుతున్న మరో అంతస్తు నిర్మాణానికి అనుమతులు తీసుకోలేదని తెలిసింది. స్థానిక సచివాలయం సిబ్బంది కూడా ఈ విషయం తెలిసిన పట్టించుకోవడం లేదు.వీరికి భవన యజమాని వాటాలు పంచినట్లుగా విశ్వసనీయంగా తెలుస్తోంది.జోనల్ టిపిఓ, ఏసీపీలకి సమాచారం ఉన్న వారు కూడా ఇంత వరకు దీనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.26వ వార్డులో నిర్మిస్తున్న భవన నిర్మాణాల దగ్గర నుంచి అందినంత వసూలు చేసుకోవడంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పోటీ పడుతున్నారు.అందువలన అనుమతులు ఉన్నా లేక పోయినా వాటా తీసుకొని వీరంతా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు.ప్రస్తుతం లలిత నగర్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కో




రుతున్నారు. జీవీఎంసీ కి రావలసిన ఆదాయాన్ని ఇంటి దొంగలే దోచుకు తింటున్నారు. అవినీతిపరులైన కొంతమంది అధికారులు సిబ్బంది కారణంగా ఇటువంటి నిర్మాణాలు సాగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి ఈ భవనంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మధ్య తరగతి ప్రజల కోసం బడ్జెట్ అపార్ట్మెంట్స్ నిర్మించనున్న విఎంఆర్డిఎ

**విశాఖపట్నం,మే 07(ప్రజాక్షేత్రం):**

విశాఖనగర పరిసర ప్రాంత మధ్య తరగతి ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు విశాఖ నగర పరిధిలో తాము బడ్జెట్ హౌసింగ్ అపార్ట్మెంట్లను నిర్మించ తల పెట్టామని విఎంఆర్డిఎ ఛైర్మన్ మానం ప్రణవ గోపాల్,కమీషనర్ కె.ఎస్.విశ్వనాథన్ బుధవారం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో తెలిపారు.నగర పరిధిలో సొంత ఇంటి కల నెరవేర్చు కోవడం కోసం మధ్య తరగతి ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని,దీన్ని దృష్టిలో ఉంచుకుని తాము నగర పరిధిలో అపార్ట్మెంట్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామన్నారు.దీనికి సంబంధించి తమ వినియోగ దారుల ఆసక్తి,వారి ప్రథామ్యాలు,అవసరాలను తెలుసు కునేందుకు సమగ్ర సర్వేను నిర్వహించ దలిచా మన్నారు.ఈ విధంగా వారి నుంచి సేకరించిన సూచనలు, సలహాలను సమగ్రంగా పరిశీలించి వాటికి అనుగుణంగా తాము అవసరమైన ప్రణాళికలు వేసుకుంటా మన్నారు.దీని కోసం ఒక నియమితమైన క్యూఆర్ కోడ్ తో కూడిన ప్రకటన



బోర్డులను నగరంలో జన రద్దీ గల ప్రాంతాల్లో ప్రదర్శిస్తామన్నారు.దీన్ని తమ వినియోగ దారులు స్కాన్ చేస్తే వారికి ఒక సర్వే అప్లికేషన్ వస్తుందని,దాన్ని వారు తమ అభిప్రాయాల మేరకు నింపి అప్ లోడ్ చెయ్యాలన్నారు. వాటి ఆధారంగా తాము,తమ సిబ్బంది ఒక అవగాహనకు వచ్చి ఎం ఐ జి బడ్జెట్ హౌసింగ్ అపార్ట్మెంట్స్ నిర్మాణానికి మంచి ప్రణాళికలు వేసుకుంటా మన్నారు.ఈ అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించు కోవాలన్నారు.



## కూటమి ప్రభుత్వం అభివృద్ధిని చూడలేక వైసీపీ ఆ వాస్తవాలను ప్రచురణ

**వైసీపీ శ్రేణులకు తెలుగు తమ్ముళ్లు పత్రికా ముఖంగా దీటుగా సమాధానం**

**ఏలేశ్వరం,మే 07(ప్రజాక్షేత్రం):**నిన్న ప్రముఖ దిన పత్రికలో వచ్చిన వార్తను ఖండిస్తూ ఏలేశ్వరంలో టిడిపి కౌన్సిలర్ సభ్యులు,టిడిపి శ్రేణులతో కలిసి ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియా సమావేశంలో 6, 18 వ వార్డు కౌన్సిలర్లు కోణాల వెంకట రమణ, ఎండగుడి నాగబాబు, మాట్లాడుతూ అవాస్తవాలు ప్రచురించే ముందర నిజ నిజాలు తెలుసుకుని వార్తలు ప్రచురించాలని వారు మండిపడ్డారు.ఇళ్ల నిర్మాణాల పేరుతో లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నామనేది అసత్యమని దీనిపై ఏ దేవునిపై ప్రమాణం చేయమన్న చేసేందుకు వెనకాడబోమని వారన్నారు. అలాగే గత ఐదు సంవత్సరాల ప్రభుత్వ కాలంలో మీరు చేసిన అవినీతిపై ప్రతి ఒక్కటి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని అన్నారు.ఇప్పటికీ ఎవరి కీ ఉపయోగపడని స్థలాలను అధిక ధరలకు కొని వాటిని జగనన్న ఇళ్ల స్థలాలకు ఇచ్చారని కానీ పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలే ఉన్నాయి గాని వాటికి సంబంధించిన ఇళ్ల స్థలాలు ఎక్కడ ఉన్నాయో ఇప్పటికీ తెలియడం లేదని అన్నారు.మెప్మా లో జరిగిన అవినీతి మాకు తెలియనిదా అని వారు ఆరోపించారు. తెలుగుదేశం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి చౌకబారు వార్తా కథనాలను ప్రచూరించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. అవినీతికి పాల్పడిన మీరే సొంత పత్రికలలో విమర్శలకు డబ్బాలు కొట్టుకోవడం తగదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోణాల వెంకటరమణ,రాయుడు చిన్న కర్రోత్ గాంధీ కిలారి రామచంద్ర,శశి స్వామి, బత్తుల రాజబాబు,సిడగం బాలు,గెద్ద అప్పన్న,గంగరాజు, ఎర్ర బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో భేటీ అయిన నరసాపురం పార్లమెంటు పరిశీలికులు ముదునూరి

**ప్రత్తిపాడు,మే 07(ప్రజాక్షేత్రం):**తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి తో నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు మర్యాద పూర్వక భేటీ అయ్యారు.పార్లమెంటులో ఏడు అసెంబ్లీ నియోజవర్గాల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని,రీజినల్ కోఆర్డినేటర్ల సూచనలతో జిల్లా పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గం సమన్వయకర్తలతో సమన్వయం చేసికుంటూ నరసాపురం పార్లమెంట్లో పార్టీని ముందుకు నడిపించాలని అలాగే పార్లమెంటులో ఉన్న ఏడు స్థానాల్లో గెలుపులో మీ పాత్ర చాలా కీలకమైందంటూ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి సూచించారని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రజా సమస్యల మీద నిరంతరం పార్లమెంట్ పరిశీలకులుగా,జిల్లా పార్టీ అధ్యక్షులు,అసెంబ్లీ నియోజవర్గ సమన్వయకర్తలతో,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిపి ప్రజల పక్షాన పోరాడాలని వైయస్ జగన్ మోహన్ రెడ్డి సూచించారని తెలిపారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎఫ్ ఎస్ సి ఎ సంఘం

**వలిగొండ,మే 07(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పట్టణానికి చెందిన ఎఫ్ ఎస్ సి ఎ సంఘం మాజీ అధ్యక్షులు కొంత అంజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం రోజున ఆ సంఘం సభ్యులు మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి కొంతమంది రెడ్డి కూతురు కొంతం హర్షిత పేరు మీద రూ.87 వేలు ఫిక్స్ డిపాజిట్ చేసి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ కొంత అంజిరెడ్డి కుటుంబానికి భవిష్యత్తులో కూడా అన్ని విధాలుగా సహాయ సహకారాలు తప్పనిసరిగా అందజేస్తామని వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎస్.సి.ఏ అధ్యక్షులు కొండూరు బాలరాజు, సలహాదారులు పబ్బు ఉపేందర్ బోస్,ప్రధాన కార్యదర్శి గంజి చండి ప్రసాద్,కుంభం వెంకట్ పాపిరెడ్డి,ఐటి పాముల ప్రభాకర్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.






# లింగపాలెం తాహిసిల్దార్ కార్యాలయం వద్ద వెలుగు వివోఏల ధర్నా


**ఏలూరు జిల్లా,మే 7 (ప్రజాక్షేత్రం):**మండల కేంద్రమైన లింగపాలెం తాసిల్దార్ వారి కార్యాలయం వద్ద గత 11 రోజులుగా వెలుగు ఆఫీస్ వివోఏలు ధర్నాలు చేస్తున్నారు. బుధవారం లింగపాలెం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన నూజివీడు సబ్ కలెక్టర్ బి స్మరణ రాజు కు వినతి పత్రం అందజేశారు.వారు గత కొన్ని సంవత్సరముల నుండి గ్రామాలలో డ్వాక్రా సంఘాలకు వివో ఏ గా పనిచేస్తున్నామని ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన మాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగం చేసుకుంటున్నామని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మమ్మల్ని తీసివేశారు అంటూ వెలుగు ఆఫీస్ వివో ఏలు అంటున్నారు.కొత్తవారిని తీసేసి వారి స్థానంలో పాతవారిని తీసుకోవాలని వివోఏలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ ఎస్కే సుభాషిని,సిఐటియు జిల్లా సెక్రెటరీ డీఎన్ విపి ప్రసాద్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వి ఎస్ నారాయణ,అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు కే విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**ఏలేశ్వరం,మే 07(ప్రజాక్షేత్రం):**ఏలేశ్వరం మండల పరిధిలోని రమణయ్యపేట, మార్కండేయ పురం గ్రామాలలో త్రాగునీటి సౌకర్యానికి సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో రెండు నూతన బోర్వెల్ లకు ఎమ్మెల్యే సత్య ప్రభ చేతుల మీదుగా బుధవారం శంకుస్థాపన చేపట్టారు. అనంతరం ఏలేశ్వరం వెలుగు కార్యాలయం నందు మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సత్య ప్రభ చేతుల మీదుగా ప్రారంభించారు.ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయం నందు రైతులకు సుమారు 26 లక్షల రూపాయల వ్యయంతో వ్యవసాయ పనిముట్లను ఆయా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అభినందించారు.మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని దానిలో భాగంగానే మహిళలకు కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని 90 రోజులపాటు నిర్వహించి అనంతరం 25000 విలువచేసే కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేయనున్నామని అన్నారు.రైతులను అన్ని విధాల ఆదుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని,దానిలో భాగంగానే సబ్సిడీలపై రైతులకు అవసరమగు వ్యవసాయ పనిముట్లను అందజేశామని ఎమ్మెల్యే అన్నారు.గత ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు.నేను రెండు నెలలు అనారోగ్యం రీత్యా ప్రజలలో లేకపోయినా పార్టీ శ్రేణులు చురుకుగా పని చేస్తూ ప్రజా మన్ననలు పొందారని వారందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ,ఎంపీడీవో సూర్యనారాయణ,జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి),నూతి బూరయ్య,పసల సూరిబాబు, చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు,బుద్ధ సూర్యప్రకాష్,మైరాల కనకారావు,కొప్పుల బాబ్జి, అలకరాజు,బ్యాంకు రాజు, శ్రీధర్,జిగటాపు సూరిబాబు, పలివెల వేంకటేశ్వరరావు, పలివెల శ్రీను,గంగిరెడ్ల మణికంఠ,కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీఐ ఫోరమ్ మదనాపూర్ మండల అధ్యక్షుడి గా కె.అశోక్ కుమార్ ఎన్నిక

**మదనాపూర్ మే 07(ప్రజాక్షేత్రం):**ఆర్టిఐ ఫోరమ్ మదనాపూర్ మండల అధ్యక్షులు గా, అజ్జకొల్లు గ్రామానికి చెందిన, కావలి అశోక్ కుమార్ మండల అధ్యక్షులుగా నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్. సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ మదనాపూర్ మండలం అధ్యక్షులుగా అజ్జకొల్లు గ్రామానికి చెందిన, కావలి అశోక్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్ అధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా కావాలి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని




అన్నారు. సహా చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహచట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# కౌమార దశలో బాలికలకు సామాజిక అంశాలపై అవగాహన తప్పనిసరి

- అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి
- మొదటి సెషన్ లో తోటి బాలికలతో పరిచయం
- రెండవ సెషన్ లో వ్యక్తిగత పరిశుభ్రత,ఆరోగ్య సూత్రాలపై అవగాహన..

**విశాఖ,పశ్చిమ నియోజకవర్గం,మే 07(ప్రజాక్షేత్రం):**పారిశ్రామిక ప్రాంతం ములగాడ అంగన్వాడి కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ రమణకుమారి ఆదేశాల మేరకు ఐ.సి.డి.పి.ఓ శ్రీలత పర్యవేక్షణలో కిషోర్ బాలికల వికాసం వేసవి శిక్షణ శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది.మొదటి దశలో బాలికలు తోటి బాలికలతో పరిచయాలు వ్యక్తిగత విషయాలు పై క్రమశిక్షణ వంటివి నేర్చుకున్నారు. రెండవ సెషన్ లో ఆరోగ్య సూత్రాలు తదితర అంశాలపై నేర్చుకున్నారు.

ఈ శిక్షణ శిబిరాల మే 2 నుంచి 10వ వరకు వివిధ దశల్లో బాలికలకు జీవన ప్రక్రియ,పౌష్టికాహార లోపాలు,లైంగిక విద్య, తదితర అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరుగుతుందని అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి తెలిపారు.ఆమె మాట్లాడుతూ కిషోర్ బాలికలు అంటే యుక్త వయసులో ఉన్న అమ్మాయిలు అని అర్థం. అంటే 10 నుండి 19 సంవత్సరాల మధ్య వయసున్న బాలికలు.వీరిని కౌమారదశలో ఉన్న బాలికలు అని కూడా అంటారు.ఈ వయసులో బాలికలకు విద్య, ఆరోగ్యం,పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత,సామాజిక అంశాల గురించి తెలుసుకోవడం చాలా అవసరం ఆమె తెలిపారు.ఈ సెషన్ లో రుతుస్రావం పరిశుభ్రత మరియు లైంగిక విద్య అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని ఆమె అన్నారు.ఐరన్, విటమిన్ సి ఉపయోగాల గురించి బాలికలు పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు. పౌష్టికాహార లోపాలు లేకుండా రాకుండా సమతుల్య ఆహారం తీసుకోవాలని తగినంత మంచినీరు త్రాగాలని బాలికలకు సూచించారు. తగినంత నిద్ర వలన



ఒత్తిడిని దూరం చేస్తూ మంచి ఆరోగ్యం సమర్థవంతంగా విద్య అభ్యసించడం జరుగుతుందని వాపోయారు.ఆహ్లాదంగా ప్రతిరోజు ఉండేందుకు సులువుగా ఉండే వ్యాయామం అవసరమని తెలిపారు.కిషోర్ బాలికలు నేర్చుకున్న విషయాలు అనుభవాలను పంచుకొనడం వలన వారి వారి లోపాలు సమస్యలు సులువుగా అవగాహన కల్పించుకోవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు.




# రైతులకు న్యాయం చేసేందుకే భూభారతి

- సీడు వడ్ల కొనుగోలులో వ్యాపారుల పట్ల జాగ్రత్త ఉండాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయరమణ రావు

**సుల్తానాబాద్,మే 07,(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి చట్టం రైతులకు ఎంతగానో న్యాయం చేకూరుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు స్పష్టం చేశారు.సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున భూ భారతి పై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష మరియు అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు.భూభారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ శ్రీ హర్ష రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం పెద్దపల్లి నియోజకవర్గంలోని గీత కార్మికులకు కాటమయ్య కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మోసపోయిన రైతులను ఆదుకునేందుకు కొత్తగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. భూమి రికార్డులు, రిజిస్ట్రేషన్లు పూర్తి పారదర్శకంగా ఈ చట్టం ద్వారా చేసుకోవచ్చన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ పరిష్కార మార్గాలు ఉంటాయని తెలిపారు.ఎంతోమంది రిటైర్డ్ ఉన్నతాధికారులు, అనుభవజ్ఞులతో సుదీర్ఘ కాలం పాటు చర్చలు జరిపి భూభారతి ని తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.నియోజకవర్గంలో ఎలాంటి కటింగులు లేకుండా ప్రతి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లు కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు.అయితే కొందరు సీడ్ వ్యాపారులు రైతులను ప్రలోభాలకు గురి చేస్తూ వారికి అన్యాయం తలపెడుతున్నారని చెప్పారు. క్వింటాల్ కు కేవలం రూ.2,600 నుండి రూ.2,700 వరకు మాత్రమే చెల్లిస్తున్నారని చెప్పారు.ఇలాంటి వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు.ఇలాంటి వ్యాపారుల పట్ల గ్రామాల్లో రైతులు,కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.ఎలాంటి వడ్లనైనా కొనుగోలు చేయించేందుకు తాను ముందుంటానని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు.గీత కార్మికుల సంక్షేమం,వారి రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య కిట్లను అందజేస్తుందని చెప్పారు.వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్,స్థానిక తహసిల్దార్,ఎక్సైజ్ అధికారులు,మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు సాయిరి మహేందర్,సారయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్,చిలుక సతీష్, బిరుదు కృష్ణ, దామోదర్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ఆవశ్యకత పై వర్క్ షాప్ విజయవంతం

- రాజ్యాంగ ఫలాలు అందరికీ అందడం లేదు
- రాజ్యాంగం అమలు పూర్తి స్థాయిలో లేనందువలనే కుల మత విద్వేషాలు
- స్వతంత్ర భారతంలో అధికారంలో ఉన్న ఏ ఒక్క పార్టీ రాజ్యాంగాన్ని అమలు పరచడంలేదు
- ప్రతి పార్టీ రాజ్యాంగ సవరణలు మీద దృష్టి తప్ప అమలు చేయడంలేదు.
- ఆవేదన వ్యక్త పరిచిన కవులు,కళాకారులు
- రాజ్యాంగం ఆవశ్యకత వంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన దరువు అంజన్న కు వక్తల అభినందనలు

**కుత్బుల్లాపూర్,మే 07 (ప్రజాక్షేత్రం):**తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, తెలంగాణ కలాల గళాల వేదిక చైర్మన్ దరువు అంజన్న ఆధ్వర్యంలో చిత్తారమ్మ ఫంక్షన్ హాల్ లో ,భారత రాజ్యాంగము ఆవశ్యకత పై వర్క్ షాప్ నిర్వహించారు,ఈ కార్యక్రమానికి తెలంగాణ జిల్లాల కవులు ,కళాకారులు, రచయితలు,పాత్రికేయులు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు,అనంతరం వక్తలు మాట్లాడుతూ, రాజ్యాంగం ఆవశ్యకత అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్న కవి, గాయకులు దరువు అంజన్న ను అభినందిస్తూ, డాక్టర్ బిఅర్ అంబేద్కర్ భారత ప్రజల అభ్యున్నతికై రచించిన రాజ్యాంగం వల్ల భావ ప్రకటన స్వేచ్ఛ మనకు లభించిందని,కానీ ప్రస్తుతం దేశంలో పూర్తి స్థాయిలో రాజ్యాంగం అమలు జరగడం లేదు అని,రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు జరిగితే సమానత్వం,సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండేవారని, కులాలు,మతాలు అంటూ విద్వేషాలతో జీవిస్తున్నారని,ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ రాజ్యాంగం అమలుకు పూర్తి స్థాయిలో కృషి చేయడం లేదని తెలిపారు .ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు,పాశం యాదగిరి,బత్తుల సిద్దేశ్వర్ పటేల్,ఆస్కాని మారుతి సాగర్, సుప్రజ హాస్పిటల్ డైరెక్టర్ విజయ్, వి సి కె రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్, సొంటి రెడ్డి పున్నా రెడ్డి,గడ్డమీది బాల్ రాజ్, ఉమామహేష్,తెలంగాణ శ్యాం,జర్నలిస్ట్ సుగ్రీవుడు, చిరుమర్తి రాజు,బైరాగి మోహన్ రాచకొండ రమేష్, విశ్వనాధుల పుష్పగిరి, మల్లేష్,అంజి బాబు,జర్నలిస్ట్ భాస్కర్,జర్నలిస్ట్ సాయి, యాసాలబాలరాజ్ సాయిరాజ్,ప్రసన్న అక్క,అరుణ బంగారు, అనురాధ గౌడ్,పద్మజ రెడ్డి, అరుణ ఉపద్రష్ట, కవులు,కళాకారులు,పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాకారులు రాజ్యాంగంపై రాజ్యాంగ విలువలపై పాడిన పాటలు సభికులను ఆలోచింపజేశాయి.







# పదోన్నతి పొందిన ఆర్టీసీ కంట్రోలర్లకు ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 07(ప్రజాక్షేత్రం):**వనపర్తి ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ముగ్గురు కండక్టర్లకు ఇటీవల కంట్రోలర్లుగా పదోన్నతి వచ్చింది ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని జై భీమ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వారికి ఘనంగా మనం చేశారు. పదోన్నతి పొందిన వారిలో ఆత్మకూరు కృష్ణయ్య, జెట్టి వెంకటస్వామి, కృష్ణయ్యల ను సన్మానించారు. డిపోలో క్రమశిక్షణతో 33 సంవత్సరాలుగా కండక్టర్లుగా పనిచేసినందుకు పదోన్నతి లభించింది అని సన్మాన గ్రహీతలు అన్నారు. జై భీమ్ స్వచ్ఛంద సేవా సంస్థ సంఘ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి పదోన్నతులు ఇంకా ఎన్నో తెచ్చుకొని ఆర్టీసీ డిపోకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మోజర్ల కృష్ణ, చెన్న కేశవులు, ఉపాధ్యక్షులు మద్దెల ఆనంద్, ప్రచార కార్యదర్శి శివశంకర్. కార్యదర్శి కృష్ణయ్య, సాంస్కృతిక కార్యదర్శి గోపి, కళ్యాణ మిత్ర అధ్యక్షులు మూలె ఆంజనేయులు, సంఘ సభ్యులు బండారు శ్రీను, ఏ.స్వామి నాయకులు ఆకుల కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రామ్ రెడ్డి మరణం బాధాకరం

**సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్**

**సూర్యాపేట, టౌన్ మే 07(ప్రజాక్షేత్రం):**రియల్ ఎస్టేట్, నిర్మాణరంగ వ్యాపారి చల్లారామిరెడ్డి మరణం బాధాకరమని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని తాళ్ల ఖమ్మంపాడు లో జరిగిన బిల్డర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి చల్ల రాజశేఖర్ రెడ్డి గారి తండ్రి చల్లారామిరెడ్డి దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రామ్ రెడ్డి ఎంతో కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగాడని గుర్తు చేశారు. తన పిల్లల్ని కూడా కష్టపడి చదివించి ఉన్నత స్థాయిలో ఉంచారని చెప్పారు. నిర్మాణ రంగంలో తన కుమారులను సైతం అద్భుతంగా రాణించి ఎంతో మందికి ఉపాధి కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రియల్ ఎస్టేట్ జిల్లా కోశాధికారి పాల సైదులు, మందాడి గోవర్ధన్, సుధీర్, శేఖర్ రెడ్డి, విఠల్ ,వెంక రెడ్డి, మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**బెల్లంపల్లి మే 07(ప్రజాక్షేత్రం):**

బెల్లంపల్లి మండల ఎంపీడీవో కి మరియు బెల్లంపల్లి ఆర్డీవో గారికి మెమోరాండం ఇవ్వడం జరిగినది బెల్లంపల్లి మండలంలోని 17 గ్రామపంచాయతీలలో అన్ని గ్రామాలలో గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు సెలెక్ట్ చేయవలసి ఉన్న ఆయా గ్రామాలలో కొందరు నాయకులు తమ ఇష్టారాజ్యంగా తమ అనుచరులకు అర్హత లేని వారికి పక్కా ఇండ్లు ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జాబితాలో ఉన్నట్టు ఆయా గ్రామాల ప్రజలకు అనుమానంగా ఉంది కాబట్టి బెల్లంపల్లి మండలంలోని 17 గ్రామపంచాయతీలలోని ఆయా కార్యాలయం నోటీసు బోర్డుపై మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను అంటించాలని లేదా పెట్టాలని బెల్లంపల్లి ఎంపీడీవోకు మరియు ఆర్డీవో బెల్లంపల్లి కి భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి మండల కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కామ్రేడ్ మేకల రాజేశం బెల్లంపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి కామ్రేడ్ గోమాస గంగారం, పాల్గొన్నారు.





# మోగిన సైరన్లు హైదరాబాద్‌లో 4 ప్రాంతాల్లో సివిల్ మాక్‌డ్రిల్

- **హైదరాబాద్‌లో ప్రారంభమైన సివిల్ మాక్‌డ్రిల్**
- **4 ప్రాంతాల్లో సివిల్ మాక్‌డ్రిల్ నిర్వహణ**
- **మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న రక్షణశాఖ, పోలీస్, అగ్నిమాపక సిబ్బంది**
- **కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షించిన ఉన్నతాధికారులు**

**హైదరాబాద్ మే 07(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. 'ఆపరేషన్ అభ్యాస్' పేరుతో హైదరాబాద్‌లో సివిల్ మాక్‌డ్రిల్ ప్రారంభమైంది. సివిల్ మాక్‌డ్రిల్‌లో వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహనకు మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించారు.

హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగాయి. హైదరాబాద్‌లో 4 ప్రాంతాల్లో సివిల్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.

**ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దు**

కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ నిర్వహించామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. 2 నిమిషాలు పాటు సైరన్ మోగించి అప్రమత్తం చేశామని, 4 ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లు మాక్‌డ్రిల్ చేశామని అన్నారు. దాడులు జరిగిన తరువాత తీసుకునే సహాయక చర్యలు చేసి చూపించామని, క్షతగాత్రులను తరలించే విధానంపై మాక్‌డ్రిల్ నిర్వహించామని, అగ్నిమాపక, వైద్య సిబ్బంది చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించామని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారుల పనితీరు, స్పందన ఎలా ఉందో ఇవాళ మాక్ డ్రిల్స్ ద్వారా గుర్తించామని అన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, రెవెన్యూ, జీహెచ్ఎంసీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పోలీసు, ఫైర్, విద్యుత్తు ఇతర శాఖల వారంతా ఆయా ప్రాంతాలకు తరలి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు.

క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించడం, మంటలను ఆర్పడం వంటి అన్ని చర్యలు తీసుకున్నామని, రాకపోకలకు ట్రాఫిక్ పోలీసులు క్లియరెన్స్ ఇచ్చారని, వైద్య సిబ్బందితో ఫస్ట్ ఎయిడ్ అందించామని, క్షతగాత్రులను కాపాడేందుకు హాస్పిటల్‌కు తరలించామని అన్నారు. ఇదంతా ప్రజల్లో అప్రమత్తత పెంచేందుకు సన్నాహక చర్య అని తెలియజేశారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వ శాఖలు ఏ విధంగా భాగస్వామ్యం అవుతాయో మాక్ డ్రిల్ ద్వారా చేశామని వివరించారు.

ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు భయపడొద్దని సీవీ ఆనంద్ సూచించారు. అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్ అని జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మెరుగ్గా చేస్తామని తెలిపారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దని సూచించారు.

"కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ నిర్వహించాం. 2 నిమిషాలు పాటు సైరన్ మోగించి అప్రమత్తం చేశాం. 4 ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లు మాక్‌డ్రిల్ చేశాం. ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు భయపడొద్దు. అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్. జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మెరుగ్గా చేస్తాం. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దు." సీవీ ఆనంద్, హైదరాబాద్ సీపీ

# ఆపరేషన్ సిందూర్: భారత సైనిక సామర్థ్యంలో సరికొత్త అధ్యాయం

- **ఆపరేషన్ సిందూర్ 1971 యుద్ధం తర్వాత అత్యంత భారీ సైనిక చర్య**
- **యూరి, బాలాకోట్ దాడులకు భిన్నంగా అత్యాధునిక సాంకేతికత వినియోగం**
- **పాక్ పంజాబ్, పీఓజేకే లక్ష్యంగా దాడులు**
- **పాక్ సైనిక ప్రధాన కార్యాలయం ఉన్న బహవల్‌పూర్‌లో వైమానిక దళం దాడి**
- **లోయిటరింగ్ మ్యూనిషన్స్, రాఫెల్, స్కాల్ప్, హామర్, ఎక్స్‌కాలిబర్ వంటి ఆయుధాల ప్రయోగం**

నేషనల్ బ్యూరో మే 07(ప్రజాక్షేత్రం):భారత సైనిక వ్యూహంలో 'ఆపరేషన్ సిందూర్' ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. 1971 యుద్ధం తర్వాత మునుపెన్నడూ చూడని స్థాయిలో, లోతుగా, అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఆపరేషన్ సాగింది. గతంలో జరిగిన యూరి (2016), బాలాకోట్ (2019) దాడులు కేవలం తక్షణ, లక్షిత ప్రతిస్పందనలు కాగా, 'సిందూర్' పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్, పాక్ ఆక్రమిత జమ్మూకశ్మీర్ (పీవోజేకే) వ్యాప్తంగా కచ్చితత్వంతో కూడిన దాడిగా నిలిచింది. సరిహద్దు ఉగ్రవాదంపై భారత విధానంలో వ్యూహాత్మక పరిణామానికి ఇది అద్దం పడుతోంది.

**గత దాడులకు భిన్నంగా..**

భద్రతా నిపుణుల అభిప్రాయం ప్రకారం, యూరీ దాడి గ్రౌండ్ లెవెల్ లో జరిగిన ఒక వ్యూహాత్మక సర్జికల్ స్ట్రైక్. బాలాకోట్ దాడి 1971 తర్వాత జరిగిన తొలి వైమానిక దాడి. అయితే, 'ఆపరేషన్ సిందూర్' మాత్రం వైమానిక శక్తి, ఫిరంగి దళం, డ్రోన్ల కలయికతో సమన్వయంతో, సుదీర్ఘకాలం పాటు సాగిన దాడిగా చరిత్రలో నిలిచిపోతుంది. లోయిటరింగ్ మ్యూనిషన్స్ (సూసైడ్ డ్రోన్లు), బహుళ ప్రయోగ వేదికల వినియోగం ద్వారా భారత్ ఏకకాలంలో పలు సెక్టార్లలో లోతైన లక్ష్యాలను ఛేదించగలిగింది.

**బహవల్పూర్‌పై గురి.. వ్యూహాత్మక ముందడుగు**

ఈ ఆపరేషన్‌లో అత్యంత కీలకమైన అంశం, పాకిస్థాన్ ఆర్మీకి చెందిన 31 కార్ప్స్ ప్రధాన కార్యాలయం ఉన్న బహవల్పూర్‌పై భారత వైమానిక దళం (ఐఏఎఫ్) దాడి చేయడం. ఇది కేవలం ప్రతీకాత్మక దాడి మాత్రమే కాదని, సైనిక ఉగ్రవాద ఉమ్మడి మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని నిరూపించిందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ దాడిలో ఐఏఎఫ్ రఫేల్ యుద్ధ విమానాలను, స్కాల్ప్, హ్యామర్ వంటి అత్యాధునిక క్షిపణులతో పాటు సుదూర లక్ష్యాలను ఛేదించగల గగనతలం నుంచి భూమిపైకి ప్రయోగించే ఆయుధాలను ఉపయోగించింది. గత ఆపరేషన్లతో పోలిస్తే ఇది భారత వైమానిక దళం దాడి పరిధిని గణనీయంగా విస్తరించింది.

"ఆపరేషన్ సిందూర్ లో బహవల్పూర్‌పై దాడి అత్యంత వ్యూహాత్మకంగా కీలకమైన అంశాల్లో ఒకటి. భారత వైమానిక దళం వివిధ రకాల యుద్ధ విమానాలతో ఈ దాడిని నిర్వహించింది. బహవల్పూర్ ఏదో ఒక సాధారణ లక్ష్యం కాదు... ఇక్కడ పాకిస్థాన్ సైన్యానికి చెందిన 31 కార్ప్స్ ప్రధాన కార్యాలయం ఉంది, ఇది అత్యంత కీలకమైన సైనిక ప్రాంతం" అని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇక్కడ దాడి చేయాలని నిర్ణయించడం ద్వారా, ఉగ్రవాద, సైనిక ఆస్తులు కలగలిసి ఉన్న ఉమ్మడి శిబిరాలను దెబ్బతీయడానికి భారత్ వెనుకాడబోదని స్పష్టమైన సందేశం పంపిందని అధికారులు పేర్కొన్నారు. వివిధ రకాల విమానాలను ఉపయోగించడం ద్వారా లోతుగా చొచ్చుకుపోవడంతో పాటు కచ్చితమైన దాడులు చేయడం సాధ్యమైందని, ఇది వైమానిక దళ కార్యాచరణ సామర్థ్యాన్ని, సుదూర దాడి శక్తిని తెలియజేస్తోందని వారు వివరించారు.




**సైన్యం పాత్ర.. సాంకేతిక ఆధిక్యత**

ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం పాత్ర కూడా అంతే ఆధునికంగా సాగింది. కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగల ఎక్స్‌కాలిబర్ 155ఎంఎం ఆర్టిలరీ షెల్స్, ఎం777 తేలికపాటి హోవిట్జర్లు, జీపీఎస్, డ్రోన్ ఆధారిత రియల్ టైమ్ టార్గెటింగ్ వ్యవస్థలతో దాడులు సర్జికల్ తరహాలో అత్యంత ప్రభావవంతంగా జరిగాయి. 1971 తర్వాత భారత్ అధికారికంగా సరిహద్దుల వెంబడి క్షిపణి వ్యవస్థలను ఉపయోగించిన అరుదైన సందర్భాల్లో ఇది కూడా ఒకటిగా నిలిచింది.

ఆపరేషన్ కొనసాగిన వ్యవధి, సమయం కూడా ముఖ్యమైనవి. అధికారికంగా తెల్లవారుజామున 1:05 గంటల నుంచి 1:30 గంటల వరకు ఈ ఆపరేషన్ సాగింది. దీనివల్ల భారత దళాలకు దాడి చేయడానికి, పరిస్థితిని అంచనా వేయడానికి, అవసరమైతే మళ్లీ దాడి చేయడానికి తగినంత సమయం లభించింది. పాకిస్థాన్ ఫిరంగి దళం ప్రతిస్పందన 2025 నిమిషాలు ఆలస్యమైందని, ఇది భారత దాడుల్లోని కచ్చితత్వాన్ని తెలియజేస్తోందని విశ్వసనీయ వర్గాలు ధృవీకరించాయి.

'ఆపరేషన్ సిందూర్' కేవలం ప్రతీకార చర్య మాత్రమే కాదు, ఇది భారత సైనిక సిద్ధాంతంలో వస్తున్న పరిణామానికి నిదర్శనం. శత్రు భూభాగంలోకి లోతుగా చొచ్చుకెళ్లి ఉగ్రవాద నెట్‌వర్క్‌లను, వాటికి ఆశ్రయం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయగల నిర్ణయాత్మక, సాంకేతికంగా ఉన్నతమైన, వ్యూహాత్మకంగా వెనుకాడని భారత శక్తికి ఇది నిలువెత్తు సాక్ష్యం.



# బండ్లగూడలో ప్రభుత్వ భూమిని హైడ్రా స్వాధీనం

**హైదరాబాద్,మే 07(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ లో చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, అక్రమ కట్టడాల నిర్మూలనే లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రా అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతోంది. ఈ నేపథ్యంలో బండ్లగూడ మండలం పరిధిలోని కందికల్ గ్రామంలో బుధవారం అక్రమ ఆక్రమణలను తొలగించడం ద్వారా 2,500 చదరపు గజాల ప్రభుత్వ భూమిని హైడ్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు తిరిగి స్వాధీనం చేసుకున్నాయి. సర్వే నంబర్లు 303, 306 కిందకు వచ్చే ఈ భూమిని మొదట అర్బన్ ల్యాండ్ సీలింగ్స్ చట్టం కింద వర్గీకరించారు. దీనిని సయ్యద్ బషీరుద్దీన్, సయ్యద్ అమీనుల్లా హుస్సేన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించారు. వారు ఆస్తిని క్రమబద్ధీకరించడానికి చేసిన ప్రయత్నాలు విఫలమైనప్పటికీ అనధికార ఆర్సీసీ గదులు, షెడ్లు, దుకాణాలను నిర్మించారు. ప్రజావాణి ద్వారా స్థానిక నివాసితులు సమర్పించిన ఫిర్యాదుల మేరకు, హైడ్రా అధికారులు స్థలాన్ని తనిఖీ చేసి అధికారిక రికార్డుల ఆధారంగా ఆక్రమణను నిర్ధారించింది. తదనంతరం, వారు నాలుగు ఆర్సీసీ నిర్మాణాలను, అనేక టిన్ రూఫ్డ్ షెడ్లను, నాలుగు దుకాణాలను కూల్చివేసారు. ఆ ప్రాంతాన్ని ప్రభుత్వ భూమిగా గుర్తించడానికి సైన్ బోర్డులను ఏర్పాటు చేశారు



# ఉగ్ర స్థావరాలపై దాడులను స్వాగతిస్తున్నా: అసదుద్దీన్ ఒవైసీ

**హైదరాబాద్, మే 07(ప్రజాక్షేత్రం):**

పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ దళాలు లక్ష్యంగా దాడులు చేశాయనే నివేదికలకు ప్రతిస్పందనగా, దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ నాయకులు తమ ఆమోదం, ప్రశంసలను వ్యక్తం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల నాయకులు ఈ ఆపరేషన్‌ను ప్రశంసించారు. ఈ చర్య భారతదేశ బలానికి నిదర్శనంగా అభివర్ణించారు. ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి తగిన ప్రతీకారంగా కూడా చాలామంది ఈ దాడులను భావించారు. పహల్గాం ఉగ్రదాడికి బదులు తీర్చుకున్నారంటూ, భారతదేశానికి మద్దతుగా దేశవ్యాప్తంగా జైహింద్ అంటూ నినాదాలు చేసుకొంటు ప్రజలు జాతీయ పతాకాలు చేతబూని వీధుల్లోకి వచ్చారు. ఆల్ ఇండియా మజ్లిస్‌ఎఇత్తెహాద్‌ఉల్‌ముస్లిమీన్ అధ్యక్షుడు, హైదరాబాద్ పార్లమెంటు సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌ లో పోస్ట్ ద్వారా దాడులను స్వాగతించారు. పాకిస్తాన్‌లోని రహస్య ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ దళాలు లక్ష్యంగా చేసుకున్న మెరుపు దాడులను స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ మాట్లాడుతూ.. పహల్గామ్ లాంటి సంఘటనను మరొకసారి జరగకుండా పాకిస్తాన్‌కు బలమైన గుణపాఠం నేర్పించాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. "జై హింద్" నినాదంతో ఆయన తన పోస్ట్‌ను ముగించారు.



# ఆర్‌టిసి బస్సులో ప్రయాణించిన మంత్రి పొన్నం

**సిద్దిపేట మే 07(ప్రజాక్షేత్రం):** మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్‌టిసి బస్సులలో అందుతున్న ఉచిత ప్రయాణంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బస్సులో స్వయంగా ప్రయాణించి మహిళల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సిద్దిపేట జిల్లా, కొండపాక మండల పరిధిలోని రాజీవ్ రహదారిపై దుద్దెడ టోల్‌ప్లాజా నుండి సిద్దిపేట కలెక్టరేట్ వరకు బుధవారం ఆయన ఆర్‌టిసి బస్సులో ప్రయాణం చేశారు. కరీంనగర్ డిపోకి చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులో ఎక్కువ మంది మహిళా ప్రయాణికులు ఉండడంతో మహాలక్ష్మి పథకాన్ని మహిళా ప్రయాణికులు చాలా బాగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. తమకు బస్సులో ఉచిత ప్రయాణం వల్ల చాలా డబ్బులు ఆదా అవుతున్నాయని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్నా ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన బస్సులో ప్రయాణిస్తున్న పలువురు విద్యార్థులతో మాట్లాడారు. ఉచిత సేవలను వినియోగించుకొని బాగా చదువుకోవాలని సూచించారు.ఆర్‌టిసికి ప్రతి నెల ప్రభుత్వం రూ.330 కోట్లు చెల్లిస్తోందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్‌టిసి సంస్థను నిర్వీర్యం చేస్తే తాము నిలబెట్టామని గర్వంగా తెలిపారు. కొత్త బస్సులు కొనుగోలు చేశామని, దేశానికి తెలంగాణ ఆర్‌టిసి రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. బస్సు డ్రైవర్, కండక్టర్‌తో మాట్లాడుతూ.. ఆర్‌టిసి సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తామని మంగళవారం జెఎసి నాయకులతో జరిగిన సమావేశంలో చెప్పామని గుర్తు చేశారు. సమ్మెపై వెనక్కి తగ్గి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసినందుకు ఆర్‌టిసి ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో చిరుతపులి మృతి...

**డిచ్ పల్లి మే 07(ప్రజాక్షేత్రం):**

ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ ్‌పరిధిలోని చంద్రాన్ పల్లి గ్రామ శివారులో 44వ జాతీయ రహదారిపై చిరుత పులి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు ఇంచార్జీ ఫారెస్ట్ రేంజ్ అధికారి సంజయ్ గౌడ్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం.. ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని చంద్రన్ పల్లి అటవీ ప్రాంతంలో బుధవారం వేకువ జామున ఒక చిరుత పులి రోడ్డు దాటుతుండగా ఒక గుర్తు తెలియని వాహనం ఢీ కోనడంతో చిరుత పులి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన వివరించారు. సమాచారం వచ్చిన వెంటనే ఘటన స్థలానికి ఫారెస్ట్ సిబ్బందితో చేరుకుని చిరుత పులిని పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారం అందజేసినట్లు తెలిపారు .ఆ పులిని వాహనంలో తిర్మన్ పల్లి సెంట్రల్ నర్సరీకి తరలించినట్లు చెప్పారు. మండల పశువైద్యదికారి గంగా ప్రసాద్ సిబ్బందితో నర్సరీ చేరుకుని పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం డి ఎఫ్ ఓ వికాస్ మీనా సందర్శించి మృతి చెందిన చిరుత పులికి పలువురి సమక్షంలో దహన సంస్కారాలు పూర్తి చేసినట్లు వివరించారు. కేసు నమోదు చేసుకుని, ఆ సమయంలో ఏలాంటి వాహనం ఢీ కోనడంతో చిరుత పులి మృతి చెందిందో పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు



# పుప్పాలగూడలోని అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం

**కొరియోగ్రాఫర్ కోరేటి రవీందర్‌రెడ్డి మృతి**

**గండిపేట్ మే 07(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ శ్రీనగర్ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కొరియో గ్రాఫర్ కోరేటి రవీందర్‌రెడ్డి (38) మృతిచెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోరెటి రవీందర్‌రెడ్డి కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. ఆయన అపార్ట్‌మెంట్‌లోని నాలుగో అంతస్తు 301లో ఉంటున్నారు. మంగళవారం రాత్రి అతని గదిలోని ఏసీ నుంచి మంటలు వ్యాపించాయి. షార్ట్ సర్క్యూట్ తో ఆ మంటలు వ్యాపించి, పెద్ద మొత్తంలో మంటలు చెలరేగాయి. గమనిం చిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. నార్సింగి పోలీసులు ప్రమాదం చోటుకి చేరుకుని రవీందర్‌రెడ్డిని బయటకు తీసే ప్రయత్నం చేయగా, అప్పటికే ఆయన మృతిచెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య విజయ, పిల్లలు మౌతిక, నిశాంత్‌రెడ్డి ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.



# భారత సైనిక పాటవానికి గర్వపడుతున్నా: కెసిఆర్

**హైదరాబాద్ మే 07(ప్రజాక్షేత్రం):**

'భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా నేను గర్వపడుతున్నాను. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో వున్నా, ఏ దేశంలో వున్నా ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే' అని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కె.చంద్రశేఖర్ రావు అన్నారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయని తెలిపారు. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశ రక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టుగా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

**భారత ఆర్మీకి కేటీఆర్ సెల్యూట్**

ఆపరేషన్ సిందూర్ పైన స్పందించిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ పాకిస్తాన్‌లోని తీవ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించిన భారత ఆర్మీకి సెల్యూట్ అన్నారు. తీవ్రవాద శిబిరాలను పూర్తిగా తుడిచిపెట్టే శక్తి ఆర్మీకి ఉందన్నారు. జై హింద్ అంటూ తన ఎక్స్‌వేదికగా పోస్ట్ చేశారు.



# రాణే పరిశ్రమ ఎన్నికలలో... సిఐటియు వరుసగా 4వ సారి విజయం





- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- యూనియన్ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్
- సిఐటియు 34 ఓట్ల మెజారిటీతో విజయం
- కార్మిక సమక్షమం సీఐటీయూ తోనే సాధ్యం

ప్రజాక్షేత్రంగజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే:07 గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రానే బ్రేక్ లైనింగ్ పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బిఎంఎస్ పై 34 సిఐటియు ఓట్లతో విజయం సాధించిందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు యూనియన్ గౌరవాధ్యక్షులు చుక్కా రాములు, యూనియన్ అధ్యక్షులు సిఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు. పరిశ్రమలో 155 ఓట్లు ఉండగా సిఐటియు 94 ఓట్లు రాగ, బిఎంఎస్ కు 60 ఓట్లు పడ్డాయి. ఒకరు ఓటు వేయలేదు. సిఐటియు 34 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం జరిగిందని తెలపడం జరిగింది. బిఎంఎస్ కార్మిక సంఘం నుంచి రాష్ట్ర అధ్యక్షులు మల్లేశం పోటీ చేయగా సిఐటియు నుండి యూనియన్ గౌరవ అధ్యక్షులుగా చుక్కా రాములు, అధ్యక్షులు మల్లికార్జున్ ఉన్నారు. ఈ సందర్భంగా సిఐటియూ రాష్ట్ర అధ్యక్షులు యూనియన్ గౌరవ అధ్యక్షులు చుక్కా రాములు, యూనియన్ అధ్యక్షులు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున మాట్లాడుతూ... ఇది కార్మికుల విజయమని కార్మికుల సిఐటియు ని నమ్ముకొని నాలుగోసారి గెలిపించినందుకు ధన్యవాదములు తెలిపారు. కార్మికుల హామీ ఇచ్చినట్లుగా మెరుగైన వేతన ఒప్పందం తో పాటు, మరిన్ని మంచి సంక్షేమ పథకాలు, పరిశ్రమలో కార్మికుల రిటైర్మెంట్ 60 సంవత్సరాలకు పెంచుతామని తెలిపారు. బిఎంఎస్ కల్లబొల్లి మాటలు చెబుతూ తప్పుడు ప్రచారాలు చేసిన కార్మికుల నమ్మలేదని అన్నారు. సిఐటియూ ద్వారానే కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని కార్మికులు మరోసారి రుజువు చేశారని అన్నారు. ఇదే స్ఫూర్తితో మే 20 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గెలిచిన అనంతరం కార్మికులందరూ నాయకులకు పూలమాలవే సత్కరించి టపాకాయలు కాల్చి, సీట్లు పంచుకొని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం రాణి బ్రేక్ లైనింగ్ పరిశ్రమ నుండి గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. భారత రాజ్యాంగం కోసం, ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాటం చేయాలని సామాజిక న్యాయానికి సిఐటియూ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సందబోయిన ఎల్లయ్య, కామని గోపాలస్వామి, యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఉప ప్రధాన కార్యదర్శి బండ్ల స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింలు, సాజిద్, వెంకట్రావు, శ్రీనివాస్, రంగారెడ్డి, రాజగోపాల్, ఏ స్వామి, మరాటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్య వైశ్యులు సకల గుణ సంపన్నులు

- ఆర్యవైశ్యులది... ధర్మబద్ధమైన వ్యాపారం
- శ్రీ వాసవి జయంతి ఉత్సవంలో పాల్గొనడం అదృష్టం
- సేవా భావం కలిగిన అధ్యక్షులు శేఖర్ గుప్త, శ్రీనివాస్ గుప్తలకు సంపూర్ణ సహకారం

ప్రజాక్షేత్రంగజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే:07 సకల గుణ సంపన్నులు ఆర్యవైశ్యులు కాగా, ధర్మబద్ధమైన వ్యాపారం వారికే సాధ్యమని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, పట్టణ శాఖ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్ గుప్త ప్రమాణ స్వీకార మహోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్లు రాజమౌళి గుప్త, గాడిపల్లి భాస్కర్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్ గుప్త, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తడకమడ్ల ఆంజనేయులు గుప్త, మాజీ అధ్యక్షులు కాచం నవీన్ గుప్త, ప్రధాన కార్యదర్శి హరినాథ్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టమని అన్నారు. పేద ఆర్యవైశ్యుల ఆర్థికాభివృద్ధికి, అలాగే సేవా భావం కలిగిన అధ్యక్షులు శేఖర్ గుప్త, అత్తెల్లి శ్రీనివాస్ గుప్తలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య యువత, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. విద్యా, వ్యాపార రంగాలతో పాటు రాజకీయ, సామాజిక సేవలో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. నిష్కల్మషమైన మంచి మనస్తత్వం, సేవాభావం, దాతృత్వం కలిగిన గజ్వేల్ ఆర్యవైశ్యులతో తనకు ఎంతో సాహిత్యం ఉన్నట్లు గుర్తు చేశారు. నమ్మిన సిద్ధాంతం, కృషి, పట్టుదలతో ఎవరిపై ఆధారపడకుండా తమ కష్టాన్ని నమ్ముకుంటూ నిజాయితీగా సంపాదించే ఆర్యవైశ్యులు సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నట్లు చెప్పారు. అయితే వారు సంపాదించిన డబ్బులో కొంత దానధర్మాలు, సేవా కార్యక్రమాలు చేసి శ్రీ వాసవి మాత ఆశీస్సులు పొందుతుండగా, తనకు ఆర్యవైశ్యులు మద్దతుగా, అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. నాచగిరి ఆర్యవైశ్య సత్ర నిర్మాణానికి తన సహకారం అందించగా, తనపై ఎప్పుడూ అదే ప్రేమ, మద్దతు ఉండాలని పేర్కొంటూ అనునిత్యం వారి కష్టసుఖాలలో తాను భాగస్వామి కానున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్ గుప్త, కరుణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, నాచగిరి నిత్యాన్నదాన సత్ర చైర్మన్ కొమురవెల్లి శంకరయ్య గుప్త, ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ సత్యనారాయణ గుప్త, కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి గుప్త పాల్గొన్నారు.





## ఈ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలగాలి...

- కెసిఆర్ ప్రభుత్వం లో మూడు పువ్వులు.. ఆరు కాయలు..
- బిఆర్ఎస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల్లో అన్నింటా మంచి చేసుకున్నాం..
- శ్రీ రేణుక ఎల్లమ్మను మాజీ మంత్రి హరీష్ రావు దర్శించుకున్నారు

ప్రజాక్షేత్రంసిద్దిపేట మే 7 సిద్దిపేట రూరల్ మండలం రాంపూర్ గ్రామం లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్బంగా కెసిఆర్ ప్రభుత్వం లో మంచి నీళ్లు వచ్చాయి, సకాలం లో రైతు బంధు వచ్చిందనీ, పెన్షన్ లు కళ్యాణ లక్ష్మి కెసిఆర్ కిట్ ఇలా అన్నింటా అన్ని వర్గాల కు మంచి చేసుకున్నామని అన్నారు కానీ ఈ ఏడాది కాలం లో ప్రజలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అగం అగం చేస్తుంది.. అన్నింట నష్టం చేసిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం లో మూడు పువ్వులు ఆరు కాయలు ల అన్ని బాగు చేసుకున్నామని ఈ అమ్మవారి దయ వలన ప్రభుత్వం కల్లు తెరిచేల చేయాలని, జ్ఞానోదయం కలగాలని ప్రార్థించారు..

**హనుమాన్ దయతో రైతులు ప్రజలు సుఖంగా ఉండాలి మాజీ మంత్రి హరీష్ రావు**

రాంపూర్ గ్రామం లో నిర్మించే హనుమాన్ దేవాలయం కు 10లక్షలు గత ప్రభుత్వం లో మంజూరు చేశామని తెలిపారు నా వ్యక్తి గతంగా లక్ష రూపాయలు ఇచ్చాను అని గుర్తు చేశారు ఆలయ అభివృద్ధి త్వరగా జరగాలని స్థానికులకు సూచించారు







## కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశం

- జిల్లా కలెక్టర్ ఆర్డిఓ సివిల్ సప్లై అధికారులతో ఫోన్లో మాట్లాడిన హరీష్ రావు
- రేవంత్ రెడ్డికి పాలన చేతకాకపోతే దిగిపోవాలని హితవు పలికిన హరీష్ రావు

ప్రజాక్షేత్రం సిద్దిపేట మే 7 సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు లోని ఐకెపి సెంటర్లో వర్షానికి తడిసిన మొలకెత్తిన ధాన్యంను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరిశీలించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ వద్ద కొనుగోలు లో పూర్తిగా విఫలం అయిందని అన్నారు హైదరాబాదులో కూర్చొని రోజు అందాల పోటీల పై రేవంత్ రెడ్డి రివ్యూ చేస్తున్నారు కానీ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట పైన ఎలాంటి రివ్యూ లేవని అన్నారు రేవంత్ రెడ్డి చిల్లర మాటలు తగ్గించి రైతుల కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కు లేక రైతులు ఆవేదన చెందుతూ ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి అప్పులు పుట్టడం లేదని మాట్లాడడం సీఎంగా ఫెయిల్ అయ్యారని అన్నారు రేవంత్ రెడ్డి ఎక్కే విమానం దిగే విమానం తప్ప ఇప్పటికే 43 సార్లు వెళ్లి ఏం సాధించారు మంత్రులు గాలి మోటర్లు ప్రయాణాలు తప్ప ఏమీ లేదని అన్నారు రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారు కేంద్రాల్లో తిరగాల్సిన బాధ్యత వారికి లేదా ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుందని పంట దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు





## కన్యకా పరమేశ్వరికి 'పూజల' పూజలు

ప్రజాక్షేత్రం, సిద్దిపేట అర్బన్: సిద్దిపేట పట్టణంలో కన్యక పరమేశ్వరి ఆలయాన్ని కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ దర్శించి పూజలు జరిపారు. అమ్మ వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నారు. అయన వెంట గంప మహేందర్, ఎర్ర మహేందర్, సాయి ప్రతాప్ అజ్మత్ జనార్దన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## పథకాలు అర్హులకు అందాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాక్షేత్రం, సిద్దిపేట అర్బన్: ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలు జిల్లా ప్రజలకు సమర్థవంతంగా అందేలా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మధ్యలో పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఎం.మను చౌదరి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధతో కలిసి జిల్లాలో అకాల వర్షాల వల్ల పంట నష్టం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక, వేసవి కాలం నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు, విద్యుత్ లేకుండా జాగ్రత్త చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్య వ్యక్తులకు, ప్రతి పేదవారికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచితంగా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ కిరణం తదితర పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా పేదలలో నిరుపేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అన్నారు. ప్రకృతి చర్యలను మనం ఆపలేమని ప్రకృతి వైపరీత్యాలనుండి రైతుల్ని మనం కాపాడుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు త్వరగా పేమెంట్ జరిగేలా చూడాలని, అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని నష్టం వివరాలను త్వరగా ప్రభుత్వానికి పంపించాలని అన్నారు. వర్షాకాలంలో నకిలీ విత్తనాలు మార్కెట్లో చలామణి కాకుండా గట్టి నిఘా ఉంచాలని అన్నారు. ఆయిల్ ఫామ్ జిల్లా రైతులకు వరమని జిల్లాలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతున్నందున వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పెద్ద రైతులను ఒప్పించి ఆయిల్ ఫామ్ పంటను పండించేలా మోటివేట్ చేసి జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నేలపాలని అన్నారు. డివిజన్ల వారీగా రైతులతో ఆయిల్ ఫామ్ అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, పెయింటింగ్ వేయని అంగన్వాడీలకు సందేశాత్మకమైన, పిల్లల ఆకట్టుకునే రంగుల బొమ్మలతో పెయింటింగ్ వేయాలని అన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో 90 శాతంపై గా మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించేందుకు వేదికను ఏర్పాటు చేయాలని అన్నారు. డబుల్ లైన్ రోడ్లకు ఇరువైపులా ఈత, తాటి, ఇతర పండ్లను ఇచ్చే మొక్కలను నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా వచ్చే వేసవికి కూడా ఇప్పుడే ప్రణాళికలు వేయాలని అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కు బదులుగా స్టీల్, మట్టితో కూడిన బాటిల్స్, ప్లేట్లు, గ్లాసులు, కుండలను ఉపయోగించేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గరిమ అగ్రవాల్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ, డిఆర్ఓ, డిపిఓ, డిఈఓ, బిడబ్ల్యుఓ, డిసీఎస్ఓ, డిఎంసివిల్ సప్లై జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి, విద్యుత్ శాఖ జిల్లా అధికారి, ఎల్డిఎం తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నియమాలు తెలుసుకోవాలి

**ప్రజాక్షేత్రం, సిద్దిపేట అర్బన్:**

విద్యార్థి దశలో ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తెలుసుకోవాలని సిద్ధిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ , ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. సిద్దిపేట శిరిడి సాయి బాబా ఆలయంలో వ్యాస మహర్షి యోగ సొసైటీ నిర్వహిస్తున్న బాల సంస్కార్ వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణలో వాడే స్పీడ్ లేజర్ గన్, బ్రీత్ అనలైజర్, ఎల్ఇడి బ్యాట్న్స్, విహెచ్ఎఫ్ సెట్స్, ఒక పనితీరు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యాస మహర్షి యోగ సొసైటీ అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట జిల్లా యోగ అసోసియేషన్ ప్రెసిడెంట్ తోట అశోక్, సభ్యులు తోట సతీష్, తోట సంధ్య, ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐ ఉమేష్, కానిస్టేబుల్స్ రమేష్, జగదీష్, అఖిల్, మహేందర్ హోంగార్డు హబీబ్, కిషన్ పాల్గొన్నారు.

# మరెప్పుడు ఆ విషయం మాట్లాడను

సమంత పేరు చెప్పగానే చాలామందికి ఆమె విడాకుల అంశమే గుర్తొస్తుంది. ఎందుకంటే అక్కినేని నాగచైతన్యని ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈమె.. నాలుగేళ్లకే విడాకులు ఇచ్చేసింది. అప్పట్లో చైతూ కంటే సామ్ పై ఎక్కువ విమర్శలు వచ్చాయి. కాలక్రమేణా ఆ విషయం గురించి అందరూ మర్చిపోయారు. తర్వాత చాన్నాళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్న సమంత నిర్మాతగా అదృష్టం పరీక్షించుకోనున్నారు. తన నిర్మాణ సంస్థ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్'లో రూపొందిన తొలి సినిమా 'శుభం'. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం తదితరులు ప్రధాన పాత్రల్లో దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించారు. ఈ హారర్ కామెడీ మూవీ ఈ నెల 9న బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ సందర్భంగా సమంత.. మీడియాతో ముచ్చటించారు. ఇకపై వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడకూడదని నిర్ణయించుకున్నట్టు సమంత తెలిపారు. ఓ యువకుడు తనకు గుడి కట్టాడన్న విషయం తెలిసిందన్న ఆమె.. అభిమానుల ప్రేమను స్వీకరిస్తానని, అలాంటి వాటిని ప్రోత్సహించనని పేర్కొన్నారు.



## సిల్క్ రోడ్ కథ చెప్పిన పూరి జగన్నాథ్

దర్శకుడు పూరి జగన్నాథ్ మరో ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. సిల్క్ రోడ్ గురించి వివరించారు. ఈ రోడ్‌లో ప్రయాణించడం ఎంతో ప్రమాదకరమని, ఆ రూట్ లో వెళ్తే ప్రాణాలతో వస్తారో, లేదో కూడా తెలియదని చెప్పారు. 'పూరి మ్యూజింగ్స్' పేరుతో ఆయన వివిధ అంశాలపై తన అభిప్రాయాన్ని పంచుకుంటున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తాజాగా సిల్క్ రోడ్ గురించి వివరించారు.''పూర్వం చైనా నుంచి యూరప్ వరకూ ఒక కనెక్టింగ్ రూట్ ఉండేది. దాని పేరు సిల్క్ రోడ్. అప్పట్లో చైనా సిల్క్‌కు యూరప్‌లో విపరీతమైన డిమాండ్ ఉండేది. సిల్క్ బిజినెస్ కోసం ప్రారంభమైన రూట్ ఇది. 36 దేశాలను కలుపుతూ.. 6,400 కిలో మీటర్లు ఉండేది. చైనా, మంగోలియా, పాకిస్థాన్, ఇరాన్, ఇరాక్, ఈజిప్ట్, కజికిస్థాన్, సిరియా, టర్కీ ఇలా అన్ని దేశాలు కనెక్ట్ అయి ఉంటాయి. అయితే, ఈ రూట్‌లో వెళ్తే ప్రాణాలతో వస్తారో, లేదో ఎవరికీ తెలియదు. అంత ప్రమాదకరంగా ఉంటుంది. ఎందుకంటే ఎన్నో ఎడారులను దాటుకుంటూ వెళ్లాలి. ఇసుక తుపానుల మధ్య ప్రయాణం చేయాలి. పైగా విపరీతమైన ఉష్ణోగ్రతలు ఉండేవి. ఒంటెలు, గుర్రాలు లేకుండా ఎవరూ ప్రయాణం చేయలేరు. చైనా నుంచి టర్కీకి చేరాలంటే ఒక సంవత్సరం పట్టేది''. ''ఈ రూట్ మధ్యలో దోపిడీ దొంగలు దాడి చేసేవారు. వాళ్ల నుంచి తప్పించుకోవడానికి అందరూ వెయ్యి ఒంటెలతో ప్రయాణించేవారు. ఈ రూట్‌లో వ్యాపారం చేయాలంటే కత్తి పట్టుకొని బయల్దేరాలి. 1500 సంవత్సరాల పాటు ప్రపంచమంతా ఈ దారినే వాడింది. ఈ రూట్‌లో బిజినెస్ చేయడానికి అందరూ ఒక ప్రత్యేక భాష ఉపయోగించేవారు. దాని పేరు మాలి. ఆ తర్వాత సముద్రమార్గం కనిపెట్టడం వల్ల ఈ సిల్క్ రోడ్డు ప్రయాణాన్ని తగ్గించేశారు. వరల్డ్ గ్లోబలైజేషన్‌కు మొదటి కారణం ఈ సిల్క్ రూటే. సంస్కృతి, టెక్నాలజీ, మతాలు ఇలా ఎన్నో అంశాలు అందరూ ఎక్స్‌ఛేంజ్ చేసుకునేవారు. ఇప్పటికీ కొంతమంది ట్రావెలర్స్ ఈ సిల్క్ రోడ్‌లో ప్రయాణం చేస్తున్నారు'' అని పూరి వివరించారు.



## నా డ్రీమ్ రోల్ అది

తొలి పరిచయంలోనే 'రొమాంటిక్' బ్యూటీ అనిపించుకుంది నటి కేతికా శర్మ.'అదిదా సర్‌ప్రైజ్'తో తనలోని డ్యాన్సర్‌ని పరిచయం చేసింది. ఇప్పుడు పూర్వ పాత్రతో సందడి చేసేందుకు సిద్ధమైంది. శ్రీవిష్ణు సరసన ఆమె నటించిన చిత్రం 'సింగిల్'. ఇవానా మరో హీరోయిన్. కార్తీక్ రాజు దర్శకత్వం వహించిన ఈ సినిమా శుక్రవారం విడుదల కానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె.. తన డ్రీమ్ రోల్, తాను నటించిన స్పెషల్ సాంగ్ విషయంలో వచ్చిన విమర్శలపై స్పందించింది. ''గీతా ఆర్ట్స్'లో నటించాలనే నా కోరిక 'సింగిల్' సినిమాతో నెరవేరింది. ఈ రొమాంటిక్ మూవీలో నేను పూర్వ పాత్రలో కాస్త సీరియస్‌గా కనిపిస్తా. ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి పూర్వ. ఓ కారు షోరూమ్‌లో పనిచేస్తుంటుంది. శ్రీవిష్ణుతో కలిసి నటించడం ఇదే తొలిసారి. ఆయన చాలా సింపుల్‌గా, సరదాగా ఉంటారు. ప్రిపరేషన్ లేకుండా కొన్ని సంభాషణలను సహజంగా చెప్పేవారు. ఆయన కామెడీ టైమింగ్‌ను అందుకోవడం నాకు కొంచెం కష్టమనిపించేది. ఇవానా క్యూట్ గర్ల్. ఈ సినిమా వల్ల మేం మంచి స్నేహితులమయ్యాం. ఈ మూవీలో నేను ఆమెను డామినేట్ చేస్తానా? ఆమె నన్ను డామినేట్ చేస్తుందా?పక్కన పెడితే ఇందులోని కంటెంట్ ప్రేక్షకుల్ని డామినేట్ చేస్తుంది. ప్రేక్షకులకు ఏ సినిమా నచ్చుతుందో, ఏది నచ్చదో అన్నది మన చేతుల్లో ఉండదు. వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ నట ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నా. ఎక్కువగా కమర్షియల్ చిత్రాల్లో నటించిన నేను త్వరలో నటనకు అధిక ప్రాధాన్యం ఉన్న సినిమాలో నటించనున్నా. ఆ మూవీ వివరాలు త్వరలో ప్రకటిస్తా. రష్మిక ప్రధాన పాత్రలో 'గర్ల్‌ఫ్రెండ్' సినిమా తెరకెక్కుతోంది. అందులోని ఆమె రోల్ నాకు బాగా నచ్చింది. పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉన్న అలాంటి పాత్ర పోషించాలనేది నా డ్రీమ్'' అని కేతిక తెలిపింది.




## త్రిషకు వయస్సు పెరుగుతోందా? తగ్గుతోందా..?

సౌత్‌ఇండియా టాప్ హీరోయిన్‌లలో త్రిష పేరు తప్పకుండా ఉంటుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ ఇలా ప్రతి భాషలోనూ అమ్మడు తన మార్క్ చూపించుకుంది. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నప్పటికీ ఇప్పటికి కూడా అదే అందం, గ్లోను మెయింటెన్ చేస్తోంది. రోజు గడిచే కొద్ది మరింత కుర్ర హీరోయిన్‌లా మారిపోతోంది. తనతో పాటు ఇండస్ట్రీలోకి వచ్చిన హీరోయిన్‌లు వదిన, అక్క క్యారెక్టర్లు చేస్తుంటే.. త్రిష మాత్రం టాప్ హీరోయిన్‌గా దూసుకుపోతోంది. 1983లో జన్మించిన ఆమె వయసు ఇప్పుడు 40 ఏళ్లు అయినప్పటికీ యవ్వనంగా కనిపిస్తారు. సినిమా ఇండస్ట్రీలో 20 సంవత్సరాల పాటు హీరోయిన్ గా కెరీర్ ను కొనసాగించడమే కష్టం కాగా 40 ఏళ్ల వయస్సులో కూడా తన అందంతో కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది. తన అందంతో అలరిస్తున్న ముద్దుగుమ్మ 'వర్షం', 'అతడు', 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' వంటి చిత్రాలతో ప్రేక్షకుల మదిలో స్థానం సంపాదించింది. దక్షిణాదిలో ఇప్పటికే అగ్రహీరోలందరితోనూ దాదాపుగా నటించేసింది. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో ఆమె ఆశించిన విజయాలు దక్కకపోయినా, స్టార్ హీరోలకు జోడీగా నటిస్తూ త్రిష కెరీర్ పరంగా అంతకంతకూ ఎదుగుతున్నారు. దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటూ.. అగ్ర కథానాయికగా రాణిస్తున్నారు. త్రిష ఎంతో కష్టపడి బరువు పెరగకుండా లుక్ విషయంలో ఎలాంటి విమర్శలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నాలుగు పదుల వయస్సులో ఇంత అందమా అనేలా కనిపిస్తున్నారు. దీర్ఘకాలం అందం కోసం సహజసిద్ధమైన నివారణలు అవసరమని త్రిష గట్టి నమ్మకం. చర్మం ముడతలతో సహా వృద్ధాప్య సంకేతాలను తగ్గించడానికి ప్రతిదానికీ కృత్రిమ లేదా రసాయన పదార్థాలను ఉపయోగించకుండా సహజసిద్ధమైన పద్ధతులనే పాటిస్తుంది. ఆమె ఎప్పుడూ తన ఆహారంలో తాజా పండ్లు, కూరగాయలను ఉండేలా చూసుకుంటుంది. విటమిన్ సి పుష్కలంగా ఉన్న ఆహారాలు ప్రతి రోజూ తీసుకుంటుంది. నారింజ, దానిమ్మ, ఇతర సిట్రస్ పండ్లను తన రోజువారీ మెనూలో చేర్చుకుంటుంది.



## మొదటి సారి భయపడ్డా

న్యూయార్క్‌లోని మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్‌స్‌లో జరిగిన మెట్ గాలాలో తొలిసారి కనిపించి బాలీవుడ్ స్టార్ షారుక్ ఖాన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. ఈ వేడుకలకు హాజరైన తొలి భారతీయ నటుడిగా రికార్డు సృష్టించారు. సబ్యసాచి డిజైన్ చేసిన దుస్తుల్లో స్టైలిష్‌గా కనిపించారు. తాజాగా ఆయన మెట్ గాలా అనుభవాన్ని పంచుకున్నారు. తాను ఎంతో భయపడినట్లు తెలిపారు. తన పిల్లల కోసమే ఈ వేడుకకు హాజరైనట్లు చెప్పారు.''నేను నా జీవితంలో ఎప్పుడూ ఈవిధంగా భయపడలేదు. ఎప్పుడెప్పుడు ఇక్కడి నుంచి పారిపోవాలా అని ఆలోచించాను. నాకు ఫ్యాషన్‌పై ఆసక్తి తక్కువ. సబ్యసాచి నాకోసం అద్భుతమైన కాస్ట్యూమ్ తయారుచేశారు. ఈ వేడుకకు రావడానికి ప్రధాన కారణం నా పిల్లలు ఆర్యన్, సుహానా. నాకు ఆహ్వానం అందగానే వాళ్లిద్దరూ ఎంతో సంతోషించారు. ఇందులో నేను పాల్గొనడం చరిత్రలో నిలిచిపోతుందని నాకు తెలియదు. వాస్తవానికి ఆహ్వానం అందుకున్నప్పుడు నేను కూడా ఆశ్చర్యపోయాను. నేనెప్పుడూ రెడ్‌కార్పెట్ అనుభవాన్ని పొందలేదు. అందుకే చాలా బిడియంగా అనిపించింది'' అని తెలిపారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330